




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 26-7-2025 పేజీలు: 20


## రూ.500 కోట్లతో దేవాలయాల

# పునర్నిర్మాణ పనులు

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**విశాఖపట్నం. జూలై 25, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 500 కోట్ల రూపాయలతో దేవాలయాల పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని, దేవాలయాల పరిమాణాన్ని బట్టి రాబోయే 18, 24 నెలలలో పూర్తి చేయడం జరుగుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన సింహాచలంలోని శ్రీ వరహా లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఇతర అర్చకులు మంత్రికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. మంత్రి ముందుగా కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని, అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. వేదం పండితుల ఆశీర్వచనం పొందారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలననుసరించి దేవాలయాలలో ఉన్నత ప్రమాణాలు నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నామని అన్నారు. దేవాదాయ శాఖలో ఆలయ పాలక వర్గాల నియామకం



ప్రారంభించామన్నారు. వీటిలో 25 లక్షలు, కోటి రూపాయలులోపు, 5 కోట్ల రూపాయలు ఆదాయం కలిగిన వాటిని గుర్తించామని వాటిలో ముందుగా కమిషనర్ పరిధిలోని ఆలయ పాలక వర్గాలను నియమించామన్నారు. కొన్నిచోట్ల పాత పాలక వర్గాలు ఉన్నాయని (తరువాయి 2వ పేజీలో)

## విశాఖ పర్యాటకాన్ని

# దేశ, విదేశాలకు వ్యాప్తి చేయాలి

### కలెక్టర్ హరేందిర ప్రసాద్

**విశాఖపట్నం. జూలై 25, మేజర్ న్యూస్:** విశాఖ పర్యాటకాన్ని డిజిటల్ మీడియా ద్వారా దేశ విదేశాలకు వ్యాప్తి జేయాలని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను కోరారు. పర్యాటకులను ఆకర్షిం చడంలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు క్రియాశీలకంగా పని చేయాలని కోరారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో నగరం లోని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు తో కలెక్టర్ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో నగరంలో సోషల్ మీడియా (తరువాయి 2వ పేజీలో)




## శ్రీకాకుళంలో నేడు

# వైఎస్సార్సీపీ కీలక భేటీ

### ధర్మాన కృష్ణదాస్

5వ పేజీలో



## భీమిలి సముద్ర తీరంలో విజయసాయి

# అక్రమ కట్టడాల పరిశీలన



- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పిటిషన్ పై హైకోర్టు ఆదేశం
- తీర ప్రాంతాల్లో కట్టడాలను పరిశీలించిన పర్యావరణ నిపుణులు

**విశాఖపట్నం. జూలై 25, మేజర్ న్యూస్:** భీమిలి సముద్ర తీరం లో సి.ఆర్.జెడ్ నిబంధనలు కు విరుద్ధంగా నిర్మాణం చేసిన మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి పేరిట నిర్మించిన అనధికార నిర్మాణాలను కేంద్ర పర్యావరణ పరిరక్షణ కమిటి శుక్రవారం పరిశీలించింది. బీచ్ లో కోస్తా నియంత్రణ మండలి( సి ఆర్ జెడ్) నిబంధనలను ఉల్లంఘించారని,నేహా రెడ్డి పెద్ద ఎత్తున కాంక్రీట్ నిర్మాణాలు జరపటం పై జనసేనకు చెందిన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన రాష్ట్ర హైకోర్టు (తరువాయి 2వ పేజీలో)



2వ పేజీలో

## కనకమహాలక్ష్మి ఆలయంలో

### శ్రావణ లక్ష్మి ప్రత్యేక పూజలు ప్రారంభం

## రాజు వెడలె రాజ్ భవన్‌కు...

నేడు గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం

4వ పేజీలో



## దేముడుతో

# బిగ్ కమర్షియల్.?




2వ పేజీలో

- గిరి ప్రదక్షణ నుండే పక్క ప్లాన్ చేసిన అయోధ్య రాముడు సెట్ నిర్వాహకుడు
- భక్తులను మోసం చేసేందుకు మాస్టర్ ప్లాన్
- శ్రీ సీతారాముల కళ్యాణం పేరుతో మోసం
- ఆడియో లీక్ చేసిన ఫ్లెక్సీ సిబ్బంది..?
- బయటపడుతున్న రామ మందిరం నమూనా ఆలయ నిర్వాహకుల బండారం
- త్రి టౌన్ పోలీసుల విచారణ కు తప్పుదోవ
- నిర్వాహకుడు పై ఇంకా చర్యలకు మీనమేషాలు

## శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** శ్రావణమాసం తొలి శుక్రవారం పర్వదినాన్ని పరిష్క రించుకొని వన్ టౌన్ లక్ష్మీ టాకీస్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయం ఆల యంలోని లక్ష్మీదేవి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు, పండ్ల రసాల తో అభిషేకాలు చేశారు. అనంతరం ఆల యంలో సామూహిక కుంకుమ పూజలు జరిపించారు. సా యంత్రం దీపారాధన ప్రత్యేక హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పోలవరపు సన్యాసిరావు తోపాటు అత్తిలి శ్రీనివాసరావు, ఒడిసెల అప్పారావు, ఒడిసెల దేవుడు, కదలి బాబురావు, నాగేశ్వరరావు , ఆలయ అర్చకులు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## కనకమహాలక్ష్మి ఆలయంలో శ్రావణ లక్ష్మి ప్రత్యేక పూజలు ప్రారంభం

**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం పురస్కరించుకొని శ్రావణ లక్ష్మి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఈ పూజలను విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. తొలి రోజు పూజలో పాల్గొన్న 50 మంది ఉభయ దాతల చే శ్రావణ లక్ష్మి పూజను ఆలయ వేద పండితులు జరిపించారు. శ్రావణమాసం లో ప్రతిరోజు శ్రావణ లక్ష్మి ప్రత్యేక పూజ లు జరుగుతాయని దేవస్థానం ఈవో కె శోభారాణి తెలిపారు. కాగా తొలి శ్రావణ శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## భూ కబ్జాదారుల పాలిట కల్ప వృక్షంగా ఫ్రీ హోల్డ్ చట్టం

**చీపురుపల్లి జూలై 26 మేజర్ న్యూస్:** ఫ్రీ హెూల్డ్ చట్టం భూ కబ్జాదారుల పాలిట కల్ప వృక్షంగా మారిందని జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. శు క్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ చట్టాన్ని తీసుకువచ్చి అప్పటిలో సుమారు రాష్ట్రంలో ఆరు లక్షల ఎకరాల భూములను దోచుకున్నారన్నారు. ఈ చట్టం పేరుతో డి పట్టా భూములను తక్కువ రేట్లకు కొనుగోలు చేసి భూ బకాసురులు రిజిస్ట్రేషన్లు కూడాచేయించుకున్నారని తెలిపారు. ఫ్రీ హెూల్డ్ చట్టం పేరుతో చేయించుకున్న రిజిస్ట్రేషన్లు చెల్లవని రైతులకు న్యాయం చేస్తామంటూ ప్రస్తుత కూటమి పాలకులు ఎన్నికల్లో హామీలను ఇచ్చి వారు కూడా అదే తీరుని అనుసరించడం బాధాకరమన్నారు. ఇదే చట్టం పేరుతో గ్రామాల వారీగా ప్రస్తుతం భూదోపిడికి ప్రణాళికలు సిద్ధం కావడం విడ్డూరంగా ఉందంటూ పేర్కొన్నారు. అక్టోబరు నాటికి ఇదే చట్టాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించబోతుందన్న సమాచారం తెలుసుకున్న భూ కబ్జాదారులు ఇప్పటికే గ్రామాల వారీగా డి పట్టా భూములకు అగ్రిమెంట్లు చేయించుకుంటూ భూదందా జరుపుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే ఫ్రీ హెూల్డ్ చట్టం పేరుతో పేదల వద్ద దోపిడీ చెసిన డి పట్టా భూములను భూ కబ్జాదార్లు నుండి ప్రభుత్వం వెంటనే స్వాధీన పరుచుకోవాలన్నారు. మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వలే పేదల వద్ద నుండి దోపిడీ చేసిన డి పట్టా భూములును తిరిగి పేదలకే పంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# దేముడు తో బిగ్ కమర్షియల్.?

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

శ్రీ గరుడ రామ మందిర నమూనా ఆలయ నిర్వహకుల బండారం ఒక్కొక్కటిగా వెలుగు చూస్తూ వస్తుంది. నమూనా ఆలయం ఏర్పాటు పేరుతో ప్రజల నుంచి కోట్లాది రూపాయల మేర దండుకోవాలని ఆలోచనతో పథకం ప్రకారం విశాఖ పార్క్ హెూటల్ పక్కన బీచ్ లో అయోధ్య రామమందిర నమూనా నిర్మాణం చేపట్టారు. బయటకు మాత్రం తాము దేవుడి సేవ చేస్తున్నట్టు కలరింగ్ ఇస్తున్నారు. అయితే వాస్తవ పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి.ప్రజలను మోసం చేసి భారీ ఎత్తున వారిని సొమ్ములు కాజేయాలని కుట్ర పన్నినట్లు పలువురు భావిస్తున్నారు.ఇందుకు సీతారామ కళ్యాణం లో పాల్గొన్న వారి నుంచి సుమారు 3000 రూపాయలు వసూలు చేయడమే నిదర్శనం. సీతారాముల కళ్యాణం సంబంధించి పెద్ద రచ్చ జరగడంతో తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు చివరకు మీడియా ముందుకు కూడా రావడం జరిగింది.అక్కడ కూడా ఏ ఒక్కటి కూడా నిజం చెప్పకుండా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు దాటువేయడం జరిగింది. తాము ఎటువంటి తప్పు చేయలేదని వారికి వారే సర్ది చెప్పుకున్నారు. ఇప్పటికే నిర్వాహకులపై అటు కాకినాడలోనూ ఇటు విశాఖలోని కేసులు నమోదయ్యాయి. నమూనా ఆలయ ఏర్పాట్లు పెట్టుబడి పెట్టాలని ఒక వ్యక్తిని మోసం చేసి అతని నుంచి 32 లక్షలు దోచేయడం కూడా జరిగింది.అయినప్పటికీ కూడా తమ నుంచి ఎటువంటి తప్పు లేదంటూ చెప్పుకొస్తున్నారు.తాజాగా వీరికి సంబంధించిన ఒక ఆడియో రికార్డు లీక్ అయ్యింది.సీతారాముల కళ్యాణం సంబంధించి విస్తృత ప్రచారం చేసేందుకు కొన్ని పోస్టులు అలాగే మరికొన్ని స్టిక్కర్లు ప్రింట్ చేసే బాధ్యతను ఒక ఫ్లెక్సీ ఓనర్ కు అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో ఫ్లెక్సీ ఓనర్ అలాగే నమూనా ఆలయ నిర్వాహకులకు మధ్య జరిగిన ఫోన్ కాల్ రికార్డింగ్ ఆడియోను ఫ్లెక్సీ సిబ్బంది లీక్ చేసినట్లు ప్రచారం జరుగుతుంది.నమూనా ఆలయం ఏర్పాటు చేసినప్పటి నుంచి తాము పెట్టిన పెట్టుబడికి మూడింతల రాబడి రాబట్టుకోవాలని ఆలోచనతో నిర్వహకులు ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.అయితే ముందుగానే ఎంట్రీ టిక్కెట్టు 50 రూపాయలు పెట్టి ఆ లోపల కు వచ్చే ప్రతి ఒక్కరి నుంచి వసూలు చేయడం జరిగింది. ఎంట్రీ టికెట్ ద్వారానే సుమారు అయిదు కోట్లు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే సీతారాముల కళ్యాణం సంబంధించి ఒక కోటికి పైగా ఆదాయం ఆర్జించాలని ప్రణాళిక రచించినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి సుమారు మూడు వేల రూపాయల టిక్కెట్లు అమ్మకాలు చేసినట్లు సమాచారం.అయితే ఇది ఇలా ఉండగా ఫ్లెక్సీ ఓనర్ తో జరిపిన సంభాషణల నేపథ్యంలో మరిన్ని విషయాలు వెలుగు చూసాయి.గిరి ప్రదక్షిణ రోజు లక్షల మంది గా భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా గిరిప్రదక్షిణ రూట్లో సీతారాముల కల్యాణానికి సంబంధించి విస్తృత ప్రచారం చేస్తే అది ప్రజలలోకి వెళ్తుందని. మూడు వేల రూపాయల టిక్కెట్లు ఎక్కువగా అమ్మకాలు జరుగుతాయని భావించడం జరిగింది. ఈ క్రమంలోనే ఓ ఫ్లెక్సీ ఓనర్‌తో మాట్లాడుకుని 250 ఫ్లెక్సీలు,5000 స్టిక్కర్లను ముద్రించడం జరిగింది.సీతారాముల కల్యాణానికి సంబంధించి ముద్రించిన ఈ ఫ్లెక్సీలు ,స్టిక్కర్లను నగరవ్యాప్తంగా పెట్టడం జరిగింది.గిరి ప్రదక్షిణ కు వచ్చిన చాలామంది భక్తులు వీటిని చూడడం కూడా జరిగింది.ఆ ఫ్లెక్సీలో ఇచ్చిన నంబర్లను కొంతమంది భక్తులు కాంటాక్ట్ చేయడం కూడా జరిగింది.

తాము అనుకున్నట్టుగా నమూనా ఆలయం పేరుతో డబ్బులు బాగా సంపాదించాలంటే ఇక్కడ సీతారాముల కళ్యాణం నిర్వహించడం తప్పనిసరి అని నిర్వాహకులు భావించి సీతారాముల కళ్యాణం భారీగా నిర్వహిస్తున్నట్లు అలాగే భద్రాచలం దేవస్థానం వేద పండితుల చేతుల మీదుగా ఈ కళ్యాణం జరుగుతున్నట్లు సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేశారు. అనుకున్నట్లుగానే చాలావరకు టిక్కెట్లను విక్రయించారు.

ఈనెల 29న శ్రీ గరుడ అయోధ్య రామ నమూనా ఆలయంలో సీతారామ కళ్యాణాన్ని భారీగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ కార్యక్రమం ద్వారా భారీగా ఆదాయం సంపాదించాలని భావించారు.వారి అత్యాశ వలన చాలామంది భక్తులు మోసపోయి తమ జేబులను గుల్ల చేసుకున్నారు. దేవుడి పేరుతో నిర్వహకులు

చేస్తున్న అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నప్పటికీ కొంతమంది మూడు భక్తులు మాత్రం పార్క్ సపోర్ట్ చేయడం విచారకరం. ఆ నిర్వహకులకు సపోర్ట్ చేసేవారిలో రాజకీయ నాయకులు ఉండటం కూడా విశేషం.దేవుడి పేరుతో ప్రజలను మోసం చేసి వ్యాపారం చేయడమే కాకుండా దానిద్వారా భారీగా ఆదాయం సంపాదించాలని నిర్వాహకులు టార్గెట్ గా పెట్టుకున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం అలాగే విశాఖ పోలీసులు దీనిపై స్పందించి నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## దేశ, విదేశాలకు వ్యాప్తి చేయాలి

కార్య కలాపాలలో క్రియాశీలకంగా ఉన్న పలువురు సోషల్ మీడియా ఆర్గనైజర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలు,ఇతర దేశాల ప్రజలు విశాఖ గురించి తెలుసుకుని వచ్చే విధంగా చూడాలన్నారు. విశాఖ టూరిజం ను ప్రమోట్ చేయాలన్నారు.విశాఖ నగరంలో పర్యాటకానికి సహకారం అందించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. పర్యాటకు లను ఆకర్షించ డానికి సోషల్ మీడియా సహకారం కావాలన్నారు. పర్యాటకం తో పాటు ప్రభుత్వం చేపట్టే పీ4 వంటి కార్యక్రమాలు ,ప్రజలకు చేరే బెనిఫిట్స్ కూడా ప్రజలకు తెలియ జేయాలన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలపై అవాస్తవాలు వస్తె వాస్తవాలను సోషల్ మీడియా ద్వారా తెలియ జేయాలన్నారు. సహజంగా అక్టోబర్ నుండి విశాఖ కు పర్యాటకుల రాక ప్రారంభమవు తుందనీ అందువల్ల ఇప్పటి నుండే జిల్లాలో పర్యాటక,సాంస్కృతిక ప్రాంతాలను హై లైట్ చేయాలన్నారు. హెరిటేజ్ స్థలాలు,దేవాలయాలు,సాహస ప్రదేశాలు, ఇప్పటి వరకు వెలుగు లోనికి రాని ప్రదేశాలు తదితర వాటిపై సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లుకు రాబోయే 3 లేదా 4 వారాలలో ఫోటో,వీడియో పోటీలు నిర్వహించి నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి 19 వరకు ట్రావెల్ మార్ట్,నవంబర్ 30 న భీమిలి ఉత్సవ్,డిసెంబర్ 26 నుండి 28 వరకు విశాఖ ఉత్సవ్ ,వచ్చే ఏడాది మార్చి 19 న ఉగాది ఉత్సవాలు జరుగుతాయని ,వీటిని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కలెక్టర్ కోరారు. విశాఖ నగరంలోని పర్యాటక ప్రాంతాల సమగ్ర సమాచారం తెలిపే విధంగా డిస్కవర్ వైజాగ్ వెబ్ పేజ్ ను అందుబాటులోకి తీసు వస్తున్నామన్నారు. పర్యాటకాన్ని సరిఅయిన పద్ధతిలో జిల్లాకు ఆదాయం వచ్చే విధంగా ప్రమోట్ చేయాలన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ముందుకు వచ్చి అధికార యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అధికారి మాధవి, హెూటల్స్ యాజమాన్యం తరపున పవన్ కార్తీక్,ఈవెంట్ మేనేజర్ వీరు మామ , పలువురు సోషల్ మీడియా ఇన్ఫ్లెన్సు పాల్గొన్నారు

## పునర్నిర్మాణ పనులు

త్వరలో వాటి గడువు ముగుస్తుందని, ధార్మిక పరిషత్, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని మిగిలిన పాలక వర్గాల నియామకం చేపడుతామన్నారు. ధూప, దీప నైవేద్యాలు రాష్ట్రంలో 5వేల 600 దేవాలయాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వం నెలకు వీటికి పది వేలు అందిస్తున్నారు. అన్ని ఆలయాల్లో అన్న ప్రసాదాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, అయితే కొన్ని చోట్ల ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని అలాంటి చోట్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు. దేవాలయాల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఎక్కడైనా ఉత్సవాలు జరిగితే ఆ సమయంలో భట్రత పర్యవేక్షణకు భద్రతా బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐవిఆర్ఎస్, కోడ్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత దేవాలయాల్లో పరిస్థితులు మేరుగుపడ్డాయని మంత్రి పేర్కొన్నారు. భక్తుల భద్రత, ఆలయ పరిసరాలలో పారిశుద్యం, అన్నదాన శుభ్రత, నాణ్యత, క్యూ లైన్ల ఏర్పాట్లు తదితర అంశాలపై ఆలయ ఇ.ఓ. దేవాదాయ శాఖ అధికారులతో చర్చించి మంత్రి సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల జేరిగిన గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగిందని, అధికారులు మంచి ఏర్పాట్లు చేశారని మంత్రి ప్రశంసించారు. ఈ సమావేశంలో పలువు దేవాదాయ శాఖ అధికారులు, అసిస్టెంట్ కమీషనర్లు, ఆలయ ఇ.ఓలు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాల పరిశీలన

అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను నేహా రెడ్డి ఖర్చులతోనే కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేసింది .ఈ కట్టడాల కారణంగా పర్యావరణ విధ్వంసం తీవ్రంగా జరిగిందన్న అభిప్రాయంతో పర్యావరణం నిపుణుల కమిటీని కూడా హైకోర్టు నియమించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించింది. అందులో భాగంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ చెందిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎం శ్రీరామకృష్ణ, కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ వి వి ఎస్ శర్మ ,రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పివి ముకుందరావు, కేంద్ర పర్యావరణ విభాగం సైంటిస్ట్ సౌమ్య దుప్పల, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు చెందిన సైంటిస్ట్ సిహెచ్ మురళీకృష్ణ లతో కూడిన నిపుణుల బృందం శుక్రవారం ఈ నిర్మాణాల ప్రాంతాన్ని పరిశీలించింది.హైకోర్టులో కేసు దాఖలు చేసిన పీతల మూర్తి యాదవ్ నుంచి విధ్వంసపూరిత కట్టడాలకు సంబంధించిన వివరాలను కమిటీ సేకరించింది.ఈ కమిటీ నివేదికను రాష్ట్ర హైకోర్టుకు సమర్పించనుంది.

# ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

## : జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు



**అనకాపల్లి ప్రతినిధి, జులై 25, మేజర్‌న్యూస్:** ఓటరు జాబితా తయారీ ప్రక్రియ లో సమస్యలు, పొరపాట్లు వంటి అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల నేతలు తమ దృష్టి కి తీసుకురావాలని జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం వారు ఓటరు జాబితా గురించి ప్రతి నెల రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చెయ్యమని ఆదేశించిన సందర్భంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం తమ ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో మాసంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలోని సమస్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలనే లక్ష్యంతోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. హేతుబద్ధీకరణకు సన్నాహక సమయంలో, 1150 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను, అదనపు ఓటర్లను ఒకే పోలింగ్ ప్రాంతంలో తక్కువ మంది ఓటర్లు ఉన్న సమీప పోలింగ్ కేంద్రాలకు తరలించడం ద్వారా 1150 కంటే తక్కువకు పరిమితం చేస్తారన్నారు. జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు,జిల్లా ఎన్నికల అధికారి ప్రతి నెలా రాజకీయ పార్టీలతో నెలవారీ సమావేశాలు నిర్వహిస్తున్నారని మరియు సంబంధిత బి ఎల్ వో ల సమన్వయంతో సంబంధిత పోలింగ్ స్టేషన్‌లను ధృవీకరించాలని మరియు తప్పిపోయిన ప్రాంతాలకు సంబంధించిన ఓటర్ల జాబితా లో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే, ప్రాంతాల తప్పుడు మ్యాపింగ్, పోలింగ్ ప్రాంతాలలో లేని పోలింగ్ స్టేషన్‌లకు జతచేయబడిన ఓటర్లు మొదలైన వాటి గురించి ఇఆర్వో దృష్టికి తీసుకురావాలని బి ఎల్ ఎలను ఆదేశించాలని అభ్యర్థించారు. ఎన్నికల కమిషన్ నుండి షెడ్యూల్ అందిన తర్వాత, ఇఆర్వోలు తయారుచేసిన ప్రస్తుత తాత్కాలిక ప్రతిపాదనలతో హేతు బద్ధీకరణ పని నిర్వహించ బడుతుంది, వాటా దారులు లేవనెత్తిన సూచనలు మరియు అభ్యంత రాలను పరిగణనలోకి తీసుకుంటారని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి. నాయుడు, తెలుగుదేశం,బి.జె.పి, వైసీపీ, ఆప్ పార్టీ, సి.పి.ఎం పార్టీల ప్రతినిధులు బి. శ్రీనివాస రావు, జె.రమేష్, కె.హరినాథబాబు, ఆర్ శంకర రావు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సి.ఎం రమేష్






**అనకాపల్లి ప్రతినిధి, జూలై 25, మేజర్‌న్యూస్:** ఢిల్లీ కేంద్రంగా పబ్లిక్ అకౌంట్ కమిటీ చైర్మన్ కేసి వేణుగోపాల్ గారి అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో పబ్లిక్ ఎకౌంట్ కమిటీ సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వం విభాగాల్లో జరిగిన నిధుల దుర్వినియోగం, లోపాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ప్రధానంగా చర్చ జరిగింది.తపాలా శాఖలో ప్రజా ధన దుర్వినియోగం మరియు నిర్వాహక లోపాలు ఇండో-నేపాల్ సరిహద్దు రహదారి ప్రాజెక్టు పురోగతి ఢిల్లీ పోలీస్ లాజిస్టిక్స్ మరియు మౌలిక వసతుల సమస్యలు గురించి సమీక్ష సమావేశం సుదీర్ఘంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీ.ఎం రమేష్ సమావేశ అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత, సమర్థత అవసరమని పేర్కొన్నారు.నివేదికలు అన్నీ కమిటీ యొక్క ఆమోదం పొందిన తర్వాత పార్లమెంట్‌కు సమర్పిస్తామని అని తెలియజేశారు.

# ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి

## ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 25, మేజర్‌న్యూస్:** ఈవీఎం గోదాముల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. నెలవారీ తనిఖీలో భాగంగా శుక్రవారం ఉదయం జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదాములను అనకాపల్లి ఆర్డీవో షేక్ అయిషా, డిఆర్ఓ వై సత్యనారాయణరావు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాలపై రాజకీయ పార్టీల నేతలతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యకమంలో అనకాపల్లి రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ అయిషా, జిల్లా అగ్నిమపాక శాఖ అధికారి ఆర్. వెంకటరమణ, జిల్లా ఎన్నికల విభాగం, సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి. నాయుడు, తెలుగుదేశం, వైసీపీ, కాంగ్రెస్ , ఆప్, సి.పి.ఎం పార్టీల ప్రతినిధిలు బి. శ్రీనివాసరావు, ఉగ్గిన అప్పారావు, జే. రమేష్, కె. వి. మారియో, కె.హరినాధబాబు, ఆర్.శంకర రావు, విద్యుత్ శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ సమాధుల స్థలాలు కబ్జా చేయలేదన్న వ్యాపారులు



## - ఆంధ్రజ్యోతి వార్తలపై వ్యాపారుల ఖండన

**నర్సీపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలోని బ్రిటిష్ సమాధుల వద్ద ఉన్న స్థలాలు తాము ఏ విధంగానూ కబ్జా చేయడం లేదని, ఆక్రమించడంలేదని బాధితులు శుక్రవారం విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. బ్రిటిష్ సమాధులు ఆక్రమిస్తున్నారన్న తప్పుడు ఆరోపణలతో ఆంధ్రజ్యోతి విలేకరి బాబ్జి ప్రచురించిన వార్త ఎంతో బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా లక్ష్మణ్ ఫోటో స్టూడియో రామసత్య ప్రసాద్, ఫోటో ఫ్రేమ్ వర్క్స్ గోవిందు మాట్లాడుతూ %- % "మా తండ్రులు, తాతలు గతంలో నుంచే అక్కడ షాపులు నిర్మించి, వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాం. బ్రిటిష్ సమాధులు కేవలం 19 సెంట్లలోనే ఉన్నాయని, మేము వాటిని ఏ విధంగానూ ఆక్రమించలేదు. మిగతా స్థలం మీదే మా వ్యాపారం సాగుతోంది" అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే గణేష్ బ్రిటిష్ సమాధుల ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేపడుతున్నారని, దానికి మా షాపులు తొలగించాల్సిందిగా చెప్పినట్లు తెలిపారు. పునరావాసం కల్పిస్తామన్న హామీతో మమ్మల్ని మభ్యపెట్టి మా షాపులు తొలగించారని, అప్పటినుండి మా షాపులు పోవడంతో పాటు మా వ్యాపారాలూ కోల్పోయి, రెండు సంవత్సరాలుగా మా కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మేము మళ్లీ మా స్థలాల్లో షాపులు నిర్మించుకుంటుంటే, తప్పుడు వార్తలు ప్రచురించి మమ్మల్ని తప్పుబడుతున్నారని విమర్శించారు. అదికూడా మానవతా విలువలకు వ్యతిరేకంగా ఉందన్నారు. అంతేకాకుండా తప్పుడు వార్త రాసిన విలేకరి బాబ్జి మేనల్లుడు అనుమతిలేకుండా కార్ల స్టాండ్ పక్కన ఉన్న మున్సిపాలిటీ రోడ్డుపై పాన్ షాప్ పెట్టి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాడని ప్రశ్నించారు.

# తెన్నేటి విశ్వనాథం జలాశయం హారతి కార్యక్రమం

## ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు



**వి మాడుగుల, జూలై 25, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం లో శుక్రవారం ఉదయం తెన్నేటి విశ్వనాథం పెద్దేరు జలాశయం హారతి కార్యక్రమంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అనకాపల్లి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు వైస్ చైర్మన్ ఆర్లి గోవిందు రాజు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఎంపీపీ తాళ్లపు రెడ్డి. వెంకట రాజారాం జడ్పిటిసి కిముడు రమణమ్మ సర్పంచ్ దార మల్లేశ్వరి చిన్ని ఆర్ ఎం సి 1 చైర్మన్. పల్లా శ్రీనివాసరావు ఆర్ ఎం సీ లు చైర్మన్లు వైస్ చైర్మన్ రైతులు ఆధ్వర్యంలో 15.150 ఎకరాలకు సంబంధించిన నీరును విడుదల చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు వచ్చే సీజన్ కు 63 కోట్లు మంజూరు అయ్యాయని ఇవి వచ్చే సీజన్ కు డిసెంబర్ జనవరి నాటికి పనులు ప్రారంభిస్తామని ఆయన అన్నారు అదేవిధంగా తారకరామారావు రిజర్వేరు కు 16 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ నందారపు సన్యాసిరావు మాజీ సిడిసి చైర్మన్ మజ్జి తాతబాబు మాజీ చైర్మన్ మహాలక్ష్మి నాయుడు బుద్దాల రమణ వై సత్య రావు వడ్డీ రాజకుమార్ మై చర్ల సన్యాసి నాయుడు నాయన సత్యనారాయణ గాదిరాయి సర్పంచ్ జగన్నాధ రావు మజ్జి బాబ్జి మజ్జి లక్ష్మణరావు బాణం భీమన్న దొర చిన్న బాలరాజు దాసు దాసరి అచ్యుతరావు బిజెపి టిడిపి కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారుద.

# రాజు వెడలె రాజ్ భవన్‌కు...



- ముగిసిన అశోక్ గజపతి రాజకీయ ప్రస్థానం
- నేడు గోవా గవర్నర్ గా ప్రమాణ స్వీకారం
- టీడీపీ శ్రేణుల్లో కొంత ఉత్సాహం... మరికొంత నిస్తేజ

**విజయనగరం, జూలై 25, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగిన టీడీపీ సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతి రాజు రాజకీయ ప్రస్థానం ముగిసింది. ఇన్నాళ్లు రాజకీయాలతో బిజీగా ఉన్న ఆయన ఇక రాజ్యాంగ బద్ధ పదవిలో రాజభవన్ లో విధులు నిర్వహించనున్నారు. ఇది ఆయన గౌరవానికి వన్నె తెచ్చే విషయమే అయినా టీడీపీ కేడర్ లో మాత్రం కొంత ఉత్సాహం... మరి కొంత నిస్తేజం కనిపిస్తోంది.

టీడీపీ సీనియర్ నేతగా ఉన్న అశోక్ గజపతి రాజును కేంద్ర ప్రభుత్వం గోవా గవర్నర్ గా ఇటీవల నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీకి ఆయన నాలుగు రోజుల క్రితం రాజీనామా చేశారు. శనివారం బాధ్యతలు తీసుకుంటానని సమచారం ఇవ్వడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకు ఏర్పాటు చేశాయి. విజయనగరం లో తన సొంత నివాసం అశోక్ బంగ్లాలో ఆయనకు కేంద్ర నేవీ దళం అధికారులు వచ్చి సాదర స్వాగతం పలికి ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న అశోక్ అక్కడ నుంచి గోవా వెళ్లారు. శనివారం ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. గోవా గవర్నర్ గా అశోక్ గజపతి రాజు ప్రమాణ స్వీకారానికి పలువురు అభిమాన, టీడీపీ నాయకులు తరలి వెళ్లారు. కొంత మంది గురువారం, మరి కొంత మంది శుక్రవారం అక్కడ కు చేరుకున్నారు. ఇదిలా ఉండగా గోవా వెళ్లిన నాయకులే కాకుండా జిల్లాలో, ముఖ్యంగా విజయనగరం నాయకులు అశోక్ కు గవర్నర్ పదవి రావడం సంతోషంగా ఉన్నారు. సుమారు 48 ఏళ్లు రాజకీయాల్లో ఉన్న నేతకు చరమాంకంలో సముచిత స్థానం లభించిందని సంబర పడుతున్నారు. అయితే మరోవైపు నిస్తేజం కూడా కనిపిస్తోంది. జిల్లా టీడీపీ కి పెద్ద దిక్కుగా ఉన్న అశోక్ అన్నీ తానై పార్టీని నడిపారు. తన రాజకీయ వ్యూహాలు, చతురత తో పార్టీకి అండగా ఉన్నారని, ఇప్పుడు ఆయన గవర్నర్ పదవికి వెళ్లడం పార్టీకి లోటే అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. రాజ్యాంగ బద్ధ పదవి కావడంతో ప్రత్యేక, పరోక్షంగా రాజకీయాలకు దూరంగా ఉండాల్సిందే. నైతిక విలువలు కాస్త ఎక్కువగా ఉండే అశోక్ ఈ విషయం రాజీ పడరానడంలో సందేహం లేదు. దీంతో ఆయన సలహాలు టీడీపీకి అందవు. ఇది కొంత నిరుత్సాహం కలిగించే అంశమని టీడీపీ కేడర్ అంటుంది.

పూసపాటి అశోక్ గజపతి రాజు జిల్లాలోనే కాదు... దేశంలోనే పరిచయం అవసరం లేని పేరు. విజయనగరం రాజవంశానికి చెందిన పూసపాటి వారసుడుగా గుర్తింపు ఉన్న అశోక్ జాబితా పార్టీలో చేరి 1978లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించి 1982లో టీడీపీ లో చేరి మూడు, నాలుగు రోజుల క్రితం వరకు ఆ పార్టీలో ఉన్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యే, ఎంపీగా, రాష్ట్ర, కేంద్రమంత్రిగా పనిచేసారు. నిజాయితీగా మచ్చలేని మనిషిగా గుర్తింపు పొందారు. అదే ఇప్పుడు గవర్నర్ పదవి తెచ్చి పెట్టింది. ఇప్పుడు ఆ పదవితో రాజకీయాలకు అశోక్ దూరమవుతున్నారు. గవర్నర్ పదవి కాలం ఐదేళ్ళ కావడం, తరువాత ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టే అవకాశాలు తక్కువగా ఉండడంతో రాజకీయ ప్రస్థానం ముగిసినట్లేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## ఉచిత ఫిజియోథెరపీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**బాడంగి, జూలై 25, మేజర్ న్యూస్:** బాడంగి జడ్పీ పాఠశాలలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల కోసం ఉచిత ఫిజియోథెరపీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ సేవలు నిర్వహించబడుతున్నాయి దీనిని సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం దత్తి సత్యనారాయణ అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో డా. పతివాడ అఖిల్ నిపుణులైన ఫిజియోథెరపిస్ట్‌గా సేవలందిస్తున్నారు. పక్షవాతం, ఆర్థోపెడిక్ హ్యాండీక్యాప్, ప్రమాదాల వలన నష్టపోయినవారు, నరాలు, కండరాలు మరియు ఎముకల సంబంధిత ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న దివ్యాంగ విద్యార్థులు ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, భవిత కేంద్రం ఐఈఆర్పీలు సత్యనారాయణ, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## వి. చిన్నయ్య పేట పాఠశాల పనితీరుపై ప్రశంసలు కురిపించిన ఎంఈవో



**తెర్లాం, జూలై 25, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వి చిన్నయ్యపేట పాఠశాల పనితీరు చాలా బాగుందని మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు శుక్రవారం ఆకస్మిక పర్యటన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు మొదటిగా ప్రార్థన సమయములో పాల్గొని పిల్లలు చేసిన ప్రార్థన ఫలవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలతో మాట్లాడుతూ పిల్లల చేరికలు ఎక్కువగా జరగాల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. స్కూల్లో 13 మంది విద్యార్థులు చేరడం హర్షదాయకమన్నారు .ఇంకా న్యూ అడ్మిషన్స్ పెరిగాలా చేయడం తీసుకోవాలని ఆమెకు సూచించారు విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాలపై నిఘా పెట్టి పలు రకాల ప్రశ్నల వర్షం కురిపించి సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా పిల్లల్లో అవగాహన స్థాయిని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకాన్ని సద్విని చేసుకోవాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం విజయవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు అనంతరం మరుగుదొడ్డి నిర్వహణ పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించి పాఠశాల ప్రశాంతమైన వాతావరణంలో నడిపించాలని మరోసారి ఆమెకు సూచించారు.

## బాలికలు విద్యపై ఎక్కువగా శ్రద్ధ తీసుకోవాలి



**రామభద్రపురం, జూలై 25, మేజర్ న్యూస్:** బాలి కలు విద్యపై ఎక్కువగా శ్రద్ధ తీసుకొని ఉన్నత శిఖ రాలు అధిరోహిం చాలని రొంపల్లి జెడ్పీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు జేబీడీ. రాజు అన్నారు. మండల పరిధిలోని రొంపల్లి పాఠశాలలో అనాథ విద్యార్థినిలకు అమెరకాకు చెందిన వికే యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు విద్యను ప్రోత్సహించడంలో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న బాలికలకు ఎంతో తోడ్పాటు ఉంటుందన్నారు. విద్యార్థినిలకు ఈ సైకిళ్లు మ ంజూరు కావడంలో సహాయ పడిన బాడంగి ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావుకు పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆగష్టు 15న ప్రతిభా పురస్కారాలు



**విజయనగరం టౌన్, జూలై 25 మేజర్ న్యూస్:** ఆగష్టు 15న విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయ నున్నట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెత్సా సత్యన్నారాయణ మూర్తి తెలిపారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2024-25 సంవత్సరంలో 10 వ తరగతి ఇంటర్, డిగ్రీ పరీక్షలలో 85% శాతం మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులు సంఘం వద్ద లభించే దరఖాస్తు తో పాటు, మార్కులు జాబితా, ఆధార్ కార్డు నఖలు సంఘం లో అందజేయవలసిందిగా కోరారు. ప్రాజెక్ట్ చైర్మన్ బొడ్డు కృష్ణారావు మాట్లాడుతూ ఆగష్టు 15న ఉల్లి వీది వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో నిర్వహించబోయే సభలో విద్యార్థులకు వెండి మెడల్, సర్టిఫికెట్ అందజేస్తామని చెప్పారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏడుకొండలు మాట్లాడుతూ పీజీ, ఎంబిఏ, సి.ఏ,లా కోర్సులు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ తో సన్మానం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్త, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాసరావు, వళ్ళంపాటి ఉపేంద్ర, కాపుగంటి రవి, ఆరిశెట్టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**చీపురుపల్లి, జూలై 25, మేజర్ న్యూస్:** గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా మొదటి శుక్రవారం పసుపు కొమ్ములతో అలంకరణ చేయుట చేశారు. అనంతరం భక్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, కార్యనిర్వహణాధికారి బి.శ్రీనివాస్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కాగా పట్టణంలో కస్పావీధిలో కొలువైయున్న శ్రీ దుర్గాదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి సామూహిక కుంకుమ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం తొలిరోజు సందర్భంగా అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దఖాస్తులు ఆహ్వానం



**మెరకముడిదాం, జూలై 25, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం "దూరవిద్యా విధానం" 2025-26 విద్యాసంవత్సరం లో ఓపెన్ స్కూల్ లో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో అడ్మిషన్స్ ప్రారంభం కొరకు శుక్రవారం ఎంఈఓ ఎం చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖాధికారి ఎం. చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, తదితర అంశాలపై గోడ పత్రికను సాయంత్రం 4-00 కు సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుల సమక్షంలో విడుదల చేయడం జరిగింది. ఆగష్టు 31 - 2025 నాటికీ పదవ తరగతిలో లో ప్రవేశం కొరకు 14 సంవత్సరములు, ఇంటర్లో ప్రవేశం కొరకు 10వ తరగతి పూర్తి అయినవారు 15 సంవత్సరములు నిండిన వారు అర్హులుగా తెలియ పరచియున్నారు. ఈ ప్రవేశంలు కొరకు గరిష్ట వయోపరిమితి లేదు. మెరకముడిదాం మండలంలో గల అర్హులైన అభ్యర్థులు ఈ సదవకాశం ను ఉపయోగించుకొని చదువు మళ్ళీ కొనసాగించాలని,వారి బంగారు భవితను నిర్మించుకోవాలని చూపించారు. ఓపెన్ స్కూల్ ప్రవేశము కొరకు ఓపెన్ స్కూల్ సెంటరు అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెరకముడిదాం ప్రధానోపాధ్యాయులు ను సంప్రదించాల్సిందిగా కోరారు. సమస్యలు సందేహాలు ఉన్నచో 9440982120, 9441947199 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశములో ఎం ఈ ఓ 2 ఎంఆర్సి మరియు స్టాప్, సిఆర్ఎంటిలు మండలములో గల ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్య బేగం , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ తదితరులు పాల్గొన్నారు.




## దేశం కోసం ప్రాణాలు అర్పించే సైనికుల త్యాగాలు వెలకట్టనివి

### ఎమ్మెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం, జూలై 24, మేజర్‌న్యూస్:** దేశం కోసం ప్రాణాలు అర్పించే సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని, దేశ ఐక్యత.. సమగ్రత.. సమైక్యత కాపాడేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తున్నా.. ఇందులో సైనికుల త్యాగాలు మరువరానివని శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. నగరంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ దివాస్ ముందస్తు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించి మాట్లాడుతూ భారత సైనికుల త్యాగాలు గుర్తుగా ప్రతీ ఏటా జూలై 26 న కార్గిల్ విజయ్ దివాష్ ఎంతో ఘనంగా దేశవ్యాప్తంగా జరుపుతారని.. వీరుల సంస్మరణ, దేశానికి అందించే సేవలు కొనియాడుతారన్నారు. ఇందులో భాగముగా ఇరవై ఐదవసారి రక్తదానం చేసిన, విజయనగరం జిల్లాకు చెందిన నేతాజీ ఎక్స్ సర్వీస్ మాన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.మన్మథరావును అభినందించి జ్ఞాపికను అందించారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న మాజీ సైనికులకు ఒక భవన్ నిర్మాణానికి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడుతోపాటు, నేను కూడా ఎంతో కృషి చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు.. త్వరలో మాజీ సైనికుల సంక్షేమ భవన్ పనులు పూర్తి అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారిని ఏ. శైలజ, జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు చైర్మన్ పి.ఈశ్వరరావు, అధ్యక్షులు కటకం.పూర్ణచంద్రరావు, బి.సూర్యనారాయణ, పి.మురళీధర్ రావు, సిహెచ్. రామ రావు, విశ్రాంత కల్నల్ మెండ నారాయణరావు, పి.చంద్ర శేఖర్, జేజే.రావు తదితరులు పాల్గొన్నారు.

## హొటల్స్‌లో డొమస్టిక్ సిలెండర్ వాడితే చర్యలు

### తహసీల్దార్ బాలకృష్ణ హెచ్చరిక



**కొత్తూరు, జులై 25, మేజర్ న్యూస్:** మండలంలో గల రెస్టారెంట్స్, హొటల్స్, పాస్ట్ పుడ్ సెంటర్లు , డాబాలు, టిఫిన్ సెంటర్లు డొమస్టిక్ గ్యాస్ సిలండర్లు వాడుతున్నట్లు గమనించడం జరిగిందని , వారికి నోటీసులు జారీచేయడం జరిగిందన్నారు.నోటీస్ అందిన 7దినములు లోగా కామర్షియల్ సిలండర్ బదులు డొమస్టిక్ సిలెండర్ వాడితే అటువంటి వారిపై నిత్యావసర వస్తువులు చట్టం 1955 మరియు లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ ) ఆర్డర్ 2000 ప్రకారం అపరాధ రుసుము విధించడం తో పాటు గ్యాస్ సిలెండర్లు సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు.

## పక్కా ప్రణాళికతో ఎరువుల పంపిణీ



**శ్రీకాకుళం, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ వరినాట్ల వ్యవసాయ పనులు జరుగుతున్న దృష్ట్యా రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, సొసైటీ ప్యాక్ సీఈవో లతో రైతులకు ఎరువుల సరఫరా పై జిల్లాస్థాయి సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో 2400 మెట్టుకు టన్నుల యూరియా గోడౌన్లలో నిల్వలు ఉన్నాయని తక్షణమే ఆయా రైతు సేవా కేంద్రాలకు, ప్రాథమిక సహకార పరపతి కేంద్రాలకు, ప్రైవేటు ఎరువుల దుకాణాలకు, హొల్ సేల్ ఎరువులు దుకాణాలలో సరఫరాకు సిద్ధంగా ఉంచనునట్లు తెలిపారు. గ్రామాల్లో రైతులకు ఎరువులు పంపిణీ చేసినందుకు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు కీలక పాత్రోషించాలన్నారు. స్లాట్ ప్రకారం కూపన్ పద్ధతిలో సరఫరా చేసే తేదీ, సమయం తెలియజేస్తూ ఎక్కడ సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా ఎరువులు పంపిణీ జరగాలన్నారు. ప్రభుత్వ ధరకు రైతులకు అందించేందుకు పక్క ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేటు ఎరువుల దుకాణాలలో కృత్రిమ ఎరువుల కొరత రాకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వరి సాగు ఎకరానికి 25 కేజీల ఎరువులు, ఎకరానికి పొటాషియం 50 కేజీల శాస్త్రీయంగా అవసరం ఉన్న విషయం రైతులకు అవగాహన ఉందన్నారు. ఎరువులు కొరత ఉండొచ్చు అనే భావనతో అవసరానికి మించి ఎరువులను నిల్వ చేసుకోవద్దని, మూడు దఫలుగా రైతుల అవసరం మేరకు సకాలంలో ఎరువులు అందజేసేందుకు ప్రణాళిక బద్దంగా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రతి రైతు వివరాలు శాస్త్రీయంగా డీఏపీ, యూరియా డిమాండు, వరి నాట్లు వేసిన విస్తీర్ణం, వచ్చే పది రోజుల్లో వేసిన వరి నాట్లుకు ఎరువుల డిమాండ్ , గ్రామ వ్యవసాయ సహాయకులు పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఎరువుల క్వాంటిటీ ఎంత వస్తుంది, గోదాములో ఉన్న ఎరువుల నిల్వల వివరాలు మండల వ్యవసాయ అధికారుల వద్ద కచ్చితంగా ఉండాలన్నారు. జిల్లాలో ప్రతి ఒక్క వ్యవసాయ సహాయకులు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతు సేవా కేంద్రాలు, గ్రామ సచివాలయంలో కూడా సమస్యలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ సహాయ కలెక్టర్ డి.పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు త్రినాథ స్వామి, ఇంచార్జ్ జిల్లా సహకార అధికారి బి. మురళీకృష్ణ, డీసీఎం బిజినెస్ మేనేజర్ ఎం.జగ్గునాయుడు, ఏ ఆర్ ఎస్ ఆమదాలవలస, రాగోలు శాస్త్రవేత్తలు డా, జి చిట్టిబాబు, డా,పి. ఉదయ్ బాబు, కోపరేటివ్ సొసైటీ అధికారులు, ప్రైవేట్ ఎరువుల దుకాణాల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో నేడు వైఎస్సార్సీపీ కీలక భేటీ



**నరసన్నపేట, జూలై 25, మేజర్ న్యూస్:** జిల్లాలో పార్టీ నిర్మాణం, రీకాలింగ్ చంద్రబాబు ఇంటింటి ప్రచార కార్యక్రమాల పురోగతిపై సమీక్షించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శనివారం కీలక సమావేశం నిర్వహించనుంది. ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం పాత్రుని వలసలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. మండల, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో ప్రచార కార్యక్రమంపై చర్చిస్తారని వెల్లడించారు. సమావేశానికి పార్టీ జిల్లా పరిశీలకులు కుంభ రవిబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు, మండల అధ్యక్షులు, అనుబంధ విభాగాల నేతలు, జిల్లా కార్యవర్గ సభ్యులు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

## సంక్షేమానికి ప్రాధాన్యత లేని పాలన...



**మెలియాపుట్టి, జూలై 25, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమ పథకాలు అమలకు ప్రాధాన్యత లేకుండా పోయిందని తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ శ్రీకాంత్ అన్నారు. మెలియాపుట్టి మండలం లో దుర్మలాపురం, పద్ద , సానిపాలెం గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారిని ఆరోపించారు. చంద్రబాబుని ప్రశ్నించలేని దుస్థితిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు వైస్ ఎంపీపీ ప్రతినిధి పాడి అప్పారావు ,ఎంపీటీసీ సభ్యులు ఊర్లన బుషి ,సర్పంచ్ లు గణేష్ ప్రధాన్, బోసి రామారావు, మజ్జి రామచందర్, సవర భాస్కరరావు, పెద్ద బొంతు అప్పారావు, సలాన సత్యం, ఇసై డిల్లేశ్వరరావు , నక్క వెంకట్రావు, రవ్వల దుర్యోధన, గొర్ల శ్రీను, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్..



**నరసన్నపేట, జూలై 25, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేసిన చెక్కులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు. నరసన్నపేట పార్టీ కార్యాలయంలో జలుమూరు మండలానికి చెందిన కొమనాపల్లి గ్రామానికి చెందిన కెల్ల రోహిత్ కుమార్ కు 70000/- (డెబ్భై వేల రూపాయలు) పర్లాం మాకివలస గ్రామానికి చెందిన శిమ్మ సూర్యనారాయణకు 48184/- (నలభై ఎనిమిది వేల నూట ఎనభై నాలుగు రూపాయలు) మరియు చల్ల కోమల కు 85020 (ఎనభై ఐదు వేల ఇరవై రూపాయలు)కూర్మనాథపురం గ్రామం చెందిన మొయ్యి గోవిందరావుకు 57348/- (యాభై ఏడు వేల మూడు వందల నలభై ఎనిమిది రూపాయలు) ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, పి ఎం జె బాబు, జలుమూరు మండల నాయకులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లలో సౌకర్యాల కల్పనకు ప్రణాళిక

## భీమిలి ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** టిడ్కో ఇళ్లలో యుద్ధప్రాతిపదికన మౌలిక సౌకర్యాలు కల్పించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. టిడ్కో ఇళ్ల పరిస్థితిపై ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో యూసీడీ పీడీ సత్యవేణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.ఎన్.ఆర్. సుధాకర్ లతో శుక్రవారం సమీక్షించారు. నియోజకవర్గంలో 3,264 ఇళ్లు నిర్మించగా, 2,402 లబ్ధిదారులకు అప్పజెప్పామని ఇంకా 862 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు తెలిపారు. దబ్బందలో అత్యధికంగా 1,920 ఇళ్లు.. సంగివలసలో 480, బక్కన్నపాలెంలో 384, కొమ్మాదిలో 336, సుద్దగెడ్డలో 144 ఇళ్లను నిర్మించామని వివరించారు. అయిదు టిడ్కో కాలనీల్లో సుద్దగెడ్డ మాత్రమే పూర్తయ్యిందని, మిగిలినవి నిర్మాణ దశల్లో ఉన్నాయని చెప్పారు. టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలంటే రూ. 68 కోట్లు అవసరమని, ఎల్ అండ్ టి, టాటా గ్రూపులకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. మంచినీరు.. డ్రెయిన్లు.. కరెంట్.. వంటి కనీస వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారం రోజుల్లో జీవీఎంసీ కమిషనర్ తో కలిసి దబ్బంద టిడ్కో ఇళ్లను సందర్శిస్తానని



గంటా పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లలోని సమస్యలను అధిగమించి.. లబ్ధిదారులకు సౌకర్యాలు కల్పించేలా నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

# గాంధీ నగర్‌లో సుపరిపాలన తొలి అడుగు



**ఆరిలోవ, జులై 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,11వ వార్డు గాంధీనగర్ లో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనపై ప్రజల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు యాప్ ద్వారా నమోదు చేసి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లోతెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసి రావు , వార్డు కార్యదర్శి పేపర్ నాయుడు, జిల్లా నాయకులు ఎం. కృష్ణంరాజు, ఎం. అప్పారావు, రంగాల మంగరాజు, సింహాద్రి శేఖర్, పచ్చిపాల శ్రీను, లింగం సత్యనారాయణ పాల్గొన్నారు.

# సింహాచలం, దువ్వాడ రైల్వే స్టేషన్లలో ప్రీపెయిడ్ ఆటో స్టాండ్‌లు త్వరలో ప్రారంభం




**దువ్వాడ, గాజువాక, జూలై 25, మేజర్‌న్యూస్:** రైల్వే ప్రయాణికులకు శుభవార్త. సింహాచలం, దువ్వాడ రైల్వే స్టేషన్లలో ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ లు ప్రారంభించేందుకు రంగం సిద్ధమైంది. నగర పోలీస్ కమిషనర్, వాల్తేరు డిఆర్ఎం సంయుక్త కృషితో ఇప్పటికే సింహాచలం, దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ లు ఏర్పాటు చేశారు. త్వరలోనే వీటిని ప్రారంభించనున్నారు. రైల్వే స్టేషన్లకు వెలుపల ఆటో స్టాండ్ లు ఏర్పాటు చేశారు. ఈ రైల్వే స్టేషన్ ల వద్ద ప్రయాణికులు, వృద్ధులు, మహిళలు, గర్భిణీ స్త్రీలు, వికలాంగులు ఇతరుల నుంచి ఆటో డ్రైవర్లు పెద్ద మొత్తంలో సొమ్ములు వసూలు చేస్తున్నారని రైల్వే డిఆర్ఎం, విశాఖ నగర పోలీస్ కమిషనర్లకు ఫిర్యాదులు అందాయి. దువ్వాడ రైల్వే యూజర్స్ ప్రతినిధులు వి జాషువా, కంచర్ల ఈశ్వర్ పలుమార్లు సిపి, డిఆర్ఎం లకు వినతి పత్రాలు అందజేశారు. ట్విట్టర్, ఈ -మెయిల్ ద్వారా అభ్యర్థించారు. దాంతో స్పందించిన నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత, వాల్తేర్ డిఆర్ఎం స్పందించి ఆటో స్టాండ్ లు ప్రారంభించేందుకు పూనుకోవడం పట్ల దువ్వాడ రైల్వే యూజర్స్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీ జాషువా, కే ఈశ్వర్ హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీశ్రీశ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం

## వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు





**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సింగం రాధా, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ కె. తిరుమలేశ్వరరావు ఆలయ మర్యాదలతో వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ప్రణవ్ గోపాల్ గారికి ఘన స్వాగతం పలికారు. చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు ముందుగా ఆలయంలోని ప్రసిద్ధ కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం, వేద పండితులు నాదస్వర మేళం, వేద మంత్రోచ్ఛారణ మధ్య స్వామివారి ఆశీర్వచనము అందించారు. చివరగా, శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారిని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

# ధర్మస్థలి నేరాలపై సుప్రీంకోర్టు జడ్జితో దర్యాప్తు చేపట్టాలి




**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** కర్ణాటక ధర్మస్థలి ఆలయంలో 1995 నుండి 2014వరకు పనిచేసిన మాజీ పారిశుద్ధ్య కార్మికుడు అనేకమంది అత్యాచార ఆనవాళ్లు ఉన్న బాలికల, మహిళల శవాల్ని తాను నేత్రావతి నదీపరివాహక ప్రాంతంలో పూడ్చిపెట్టానని చెప్పాడు . ఆలయ ట్రస్టీ చాలా రాజకీయ , అధికార , డబ్బు పలుకుబడి కలవారని ఎన్ని ప్రభుత్వాలు మారినా అందరిని మేనేజ్ చేయగలరని బాలికలు, మహిళలు మిస్సింగ్ విచారణల పై వార్తలు రాకుండా కోర్టు ఆర్డర్ కూడా తెచ్చారని తాను భయపడి ఆనేరంలో బాగం కాలేక పారిపోయానని పాపభీతి వెంటాడుతుండటంతో ఇప్పుడు బయట పెడుతున్నానని చెప్పాడు. ఈ విషయాన్ని ఆయన విశ్రాంత సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ గోపాల్‌గౌడ్ మరియు పత్రికల వారి సమక్షంలో చెప్పాడు. తాను పూడ్చిపెట్టిన అమ్మాయి తాలుకా ఎముకలు తీసుకొని వెళ్లి చూపించి ఇతరుల ఆదారాలను కూడా చూపిస్తాను రమ్మనమని పదే పదే పోలసు వారిని కోరాడు. టెంపుల్‌టౌన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసువారు వెంటనే ప్రాధిమిక సాక్ష్యాధారాల్ని సేకరించుకొని సాక్ష్యాల్ని రక్షించాల్సిన వారు ఆ పని చేయడం లేదు. పైగా పిర్యాదు దారునికి బ్రెయిన్ మ్యాపింగ్ టెస్ట్, నార్కోటెస్టులు, ఫింగర్ ప్రింట్ టెస్టులు చేసుకుంటూ కాలం గడిపారు. న్యాయవాదు , ప్రజలు ఆందోళన చేసిన తరువాత మాత్రమే సిట్ వేశారు. దానికి కూడా కాలపరిమితిని విధించలేదు. గతంలో మిస్ అయిన యువతుల తల్లిదండ్రులను ఆలయ ట్రస్టీ బాద్యులు తిట్టి దాడి చేసి పంపించారని వారు మరళా వచ్చి పిర్యాదు చేస్తున్నారు. ఈ ఘటనలు ఒక ధర్మానికో, మతానికో సంబందించినవి కావు. మహిళల పై బాలికల పై జరిగిన సామూహిక అత్యాచారాలు , హత్యలు , సామూహిక దహనాలు, ఖననాకి సంబంధించిన విషయం. ఇటువంటి ఆరోపణలు ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు. గతంలో వచ్చిన వార్తలకు అత్యంత ప్రబావితమైన ఆలయ ట్రస్టీలు కోర్టులో గాగ్ ఆర్డర్స్ తెచ్చి వాస్తవాలను ప్రచారం కాకుండా చేశారు. ఇప్పుడు కూడా వారి ప్రభావంతోనే దర్యాప్తు నత్తనడక నడుస్తుంది. గత పిర్యాదుల్ని దృష్టిలొ పెట్టుకొని అయిన సుప్రీంకోర్టు సుమోటోగా ఈ విషయాన్ని తీసుకొని దర్యాప్తుకు ఆదేశించి ఉంటే వెంటనే ఉపయోగపడి ఉండేది. ఇప్పటికే చాలా కాలాతీతం అయ్యింది. ఇప్పటికైనా జుడిషయరీ జోక్యం చేసుకోవాలని కోరుతున్నాము.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్



**విశాఖపట్నం, జూలై 25, మేజర్ న్యూస్:** నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 8వ జోన్ 96వ వార్డ్ పరిధిలోని పలు ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల తో నిర్మించిన సుమారు రూ.142.60 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వార్డుల అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, వార్డులోని ప్రగతి నగర్, లక్ష్మీ నగర్, దాడి అప్పారావు కాలనీ, అయ్యప్ప స్వామి గుడి, రాజ్ చెరువు తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల తో సుమారు రూ.142.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ కాలువలు, సిసి కల్వర్టులు, ఎస్ డబ్ల్యూ కాలువలను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని విశాఖ నగరాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, జోనల్ కమిషనర్ బి.హేమావతి, పర్యవేక్షక ఇంజనీరు శ్రీనివాసరావు, కార్యనిర్వహక ఇంజనీరు దిలీప్, ఉప కార్య నిర్వహణ ఇంజనీరు ప్రవీణ్, జీవీఎంసీ సిబ్బంది వార్డు అధ్యక్షులు పి రాజేంద్రప్రసాద్, హెచ్. రామకృష్ణ , శరగడం రాము, శరగడం శంకర్రావు, ఆళ్ల రమేష్ కిల్లి రమేష్, ఆళ్ల రాము, మాజీ గౌరవ సంఘం అధ్యక్షులు శరగడం నరసమ్మ ఆల త్రినాథ్, ఆళ్ల గణబాబు, అంబిక గణేష్, శరగడం బుజ్జి, అచ్చి రామకృష్ణ, నరవ అచ్చిబాబు కూటమి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## గాజువాక జోనల్ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేసిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూలై 25, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ 6వ జోన్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ గాజువాక జోనల్ కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్యం, రెవిన్యూ, ఇంజనీరింగ్ విభాగాలను పరిశీలించారు. కార్యాలయంలోని సీలింగ్ లు పాడయినందున వాటి మరమ్మత్తులు ,పెయింటింగ్ లకు అంచనాలను తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జోనల్ కార్యాలయంలో వార్డు కార్పొరేటర్లు లేళ్ల కోటేశ్వరరావు, పులి లక్ష్మీబాయి, రాజాన రామారావులు జీవీఎంసీ కమిషనర్ ను కలసి వార్డులలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి చర్యలు చేపడతానని వారికి కమిషనర్ తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ జోనల్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ గాజువాక పరిధిలో రెవెన్యూ వసూళ్ల వివరాలను ఆరా తీసి పన్నుల వసూలు సరిగా జరగటం లేదని, ప్రత్యేక దృష్టి సారించాలని జోనల్ కమిషనర్ శేషాద్రి కు ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు, రాత్రి పారిశుద్ధ్య పనులు నిర్వహణ, పందుల నియంత్రణ,బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు జారీ చేయు విధానము, ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, అక్రమ కట్టడాలు,అనుమతి లేని భవనాలు, ఇంజనీరింగ్ విభాగమునకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలను ఆయా శాఖ అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేస్తూ అదేశాలను జారీ చేశారు. జోన్ లో సామాజిక భవనాలు వాటి నిర్వహణ, స్వయం సహాయక సంఘాల గ్రూపులు, ఆ సభ్యుల ద్వారా చేపడుతున్న కార్యక్రమ వివరాలు, త్రిబుల్ ఆర్ సెంటర్ లు నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకుని వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, జోనల్ స్థాయి అధికారులు విధులు పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 8 వినతులు



**విశాఖపట్నం, జూలై 25, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 08 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్ లో నందు సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 08 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 05, 8వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## అర్హులకు ఇళ్ల పట్టాలు, పెన్షన్లు అందిస్తాం: గంటా



**విశాఖపట్నం, జూలై 25, మేజర్ న్యూస్:** అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు, పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలను అందిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. జీవీఎంసీ 4 వ వార్డు జేవీ అగ్రహారంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇళ్లు లేని పేదలు స్థానికంగా ఎక్కువ ఉన్నామని, ఇళ్ల పట్టాల కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. 4 వ వార్డులో రూ.77.55 లక్షలతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు.. కె.నగరంపాలెం, నరసింహనగర్ లలోని కళ్యాణ మండపాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో రామారావు, పార్టీ నాయకులు పాసి త్రినాథరావు, గరికిన కింగ్, చీపిల్లి శ్రీనివాసరావు, పాసి నరసింగరావు, శీరపు రమణ, రాము, డీఏఎన్ రాజు, గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, రాజేంద్రప్రసాద్, అనీల్ ప్రసాద్, సంజీవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల ఆక్రమణలను తొలగించండి: కేతన్ గార్గ్





**విశాఖపట్నం, జూలై 25, మేజర్ న్యూస్:** మహా విశాఖ నగరంలో ప్రజలు, వాహనాల రాకపోకలకు రహదారుల ఆక్రమణలు ఇబ్బందికి గురి చేస్తున్నాయని రోడ్లను ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 2వ జోన్ 8వ వార్డు పరిధిలోని ఎండాడ పరిసర ప్రాంతాలను, త్రిబుల్ ఆర్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఎండాడ ప్రధాన రహదారిలో రోడ్డును ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలను గమనించిన కమిషనర్ వెంటనే వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళికా అధికారులకు ఆదేశించారు.రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులతో కమిషనర్ మాట్లాడుతూ పరిధి దాటి రోడ్లపై వ్యాపారం చేయడం నేరమని, వాటిని వెంటనే స్వచ్చందంగా తొలగించుకోవాలని, జీవీఎంసీ విధించే జరిమానాలకు గురికా వద్దని, ప్రజలు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదని వారికి ఆదేశించారు. ఎండాడ నుండి ఋషికొండ వరకు పలుచోట్ల రోడ్డుకు ఇరువైపులా బీటీ రోడ్డు లేనందున కొన్నిచోట్ల ఆక్రమణలు జరిగి వాహనాల రాకపోకులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, అందుకు బీటీ రోడ్డు తోపాటు కాలువలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పలుచోట్ల నిర్మాణంలో ఉన్న భవనాలకు గ్రీన్ మ్యాట్స్ లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని ప్లానింగ్ కార్యదర్శి ని ఆరా తీస్తూ, భవన నిర్మాణదారులు రోడ్డుపై భవన నిర్మాణ సామాగ్రి వేయకుండా నిర్మాణంలోపల వేసుకుని నిర్మాణం చేపట్టాలని, అలాగే నిర్మాణం పూర్తయ్యే వరకు గ్రీన్ మ్యాట్ కప్పి ఉంచాలని సంబంధిత నిర్మాణదారులకు తెలియపరచాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ తిరుపతి రావుకు, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులకు కమిషనర్ ఆదేశించారు. ప్లానింగ్ కార్యదర్శులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ వారి పరిధిలో గల భవనాలు, రోడ్లు పై పూర్తి అవగాహన కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు ను ఆదేశించారు. ఎండాడ ప్రాంతంలోని టిడిఆర్ లకు సంబంధించి పలు స్థలాలను పరిశీలన చేసి వారికి టీడీఆర్ లు జారీ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి నష్టపరిహారం టిడిఆర్ రూపంలో మాత్రమే జీవీఎంసీ అందిస్తుందని, నగదు రూపేణా అందించడం జరగదని వారికి తెలియపరచాలని సిసిపి ప్రభాకర్ రావు ను కమిషనర్ ఆదేశించారు.అనంతరం ఎండాడ ఆర్ ఆర్ ఆర్ సెంటర్ ను పరిశీలించి, ఆ ప్రాంతంలో వినియోగానికి పనికిరాని వస్తువులతో తయారుచేసిన ఆట పరికరాలు, ఎక్విప్మెంట్లు ఆకర్షణీయంగా ఉన్నాయని, వాటి రంగులు వెలిసిపోయినందున మరలా వాటిని మంచి రంగులతో మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది పిల్లలు ఆడుకునేందుకు అందుబాటులోనికి తీసుకురావాలని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపి ధనుంజయ రెడ్డి, డిసిపి హరిదాసు, డిడిహెచ్ దామోదర్ రావు, హార్టికల్చర్ ఆఫీసర్ అర్చన, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, వార్డ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రోమోర్ సెంటర్‌లో ఎరువులు కోసం రైతులు ఆందోళన




**కురుపాం, జూలై 25, మేజర్ న్యూస్ :** కురుపాం మండల కేంద్రంలో ఉన్న గ్రోమార్ సెంటర్ దగ్గర రైతులు ఎదురుచూపులు సీజన్ అయినప్పటికీ ఎరువుల కోసం గ్రోమార్ కి వస్తే కనీసం కూడా స్పందించడం లేదని ఏ టైమ్ కి సిబ్బంది ఉంటారో ఏ టైమ్ ఉండరో తెలియడం లేదని రైతు లు ఆందోళన వ్యక్తం చేశారు అంతేకాకుండా ఎరువు రువులు ఇవ్వడం లో లితికేషన్ లు లిక్విడ్ కొంటె ఎరువు లేదంటే లేదు అని బడాబాబుల కు యూరియా బ్లాక్ లో అమ్మకాలు చేసుకుంటున్నారని చిన్నకారు రైతు ల వరకు రానివ్వకుండా ముందే పపించేస్తున్నారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి అధికారులు స్పందించి రైతులకు సకాలం లో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని. పలువురు గ్రామాల ప్రజలు రైతు లు కోరుతున్నారు..

## రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 25, మేజర్ న్యూస్:** కొమరాడ మండలం, పెదశేఖ గ్రామంలో శుక్రవారం 20.90 లక్షలు అంచనా విలువతో, అలాగే మసిమండ గ్రామంలో 21.30 లక్షలు అంచనా విలువతో జల్ జీవన్ మిషన్ గ్రాంట్ ద్వారా నిర్మించిన ఇంటింటికి మంచి నీటి కుళాయి పథకాన్ని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే స్వయంగా కుళాయి ద్వారా నీటిని పట్టి మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ కే.నాగేశ్వరరావు, రాష్ట్ర డైరెక్టర్, మండల కన్వీనర్ శేఖర్ పాత్రుడు, నాయకులు సుదర్శన్ రావు, మధుసూదన్ రావు, పి.వెంకట్ నాయుడు, రాఘవ, హరి ప్రసాద్, శ్రీకర్, భానోజీరావు, శ్రీను, గ్రామీణ నీటి సరఫరాధికారులు, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అతివలకు అండగా శక్తి టీమ్



**పాలకొండ, జూలై 25, మేజర్ న్యూస్:** అతివలకు అండగా శక్తి టీమ్ ఉంటుందని శక్తి టీమ్ ఇంచార్జి సురేష్ తెలిపారు. శుక్రవారం మండలం లో ఎం సింగుపురం ఉన్నత పాఠశాల లో శక్తి టీమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రతకు శక్తి వాట్సాప్ నెంబర్ 799348511, రాష్ట్ర ప్రభుత్వం సలహా మేరకు జిల్లాలలో శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆపద సమయంలో సోషల్, 112 కాల్స్ నుండి వచ్చే సంకేతాలకు శక్తి బృందాలు అప్రమత్తమై వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను చట్టబద్ధంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది పాలకొండ సబ్ డివిజన్ లో శక్తి టీం 3 ఇన్చార్జ్ ఏఎస్ఐ పప్పుల సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏం సింగపురం హైస్కూల్లో ఉమెన్స్ అండ్ చైల్డ్ సేఫ్టీ 112 కాల్ గంజాయి సైబర్ క్రైమ్ పైన అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగింది ఈ ప్రోగ్రాంకు ఏం సింగపురం హెడ్మాస్టర్ సంగం నాయుడు మరియు శక్తి టీం ఇన్చార్జ్ పప్పుల సురేష్ కుమార్, వుమెన్ హెడ్ కానిస్టేబుల్ చింతాడ ప్రకృతాంబ మరియు కానిస్టేబుల్స్ రాము, గణేష్ పాల్గొన్నారు

# పార్వతీపురం / మన్యం జిల్లా

## డీజీపీని కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం , జూలై 25, మేజర్ న్యూస్ :** అమరావతి పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పలువురు మంత్రులు ఉన్నతాధికారులను కలిసి జిల్లాకి సంబంధించిన మౌలిక వసతులకు నిధులు కోరుతున్నారు. తాజాగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలో పోలీస్ స్టేషన్లకు మౌలిక వసతులు కల్పనకు నిధులు కేటాయించాలని గంజాయి, నాటు సారాను పూర్తిగా అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన డిజిపి హరీష్ కుమార్ గుప్తా నిధులు మంజూరుతో పాటు నాటు సారా, గంజాయి అరికట్టడానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రతీ ఒక్కరూ కాచిచల్లార్చిన నీటిని త్రాగాలి

### వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, జూలై 25, మేజర్ న్యూస్:** ప్రస్తుత సీజన్ లో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలం కాలం సీజన్ లో సీజనల్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున గ్రామ సచివాలయాల పరిధిలోని వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే తెలియ జేయడం జరిగిందన్నారు. అదే విధంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ఆశించకుండా ఉండేలా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలుపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించడం జరుగుతుంద న్నారు. ఈమేరకు గ్రామ స్థాయిలో గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది, అంగ న్వాడి సిబ్బంది సంయుక్తంగా ర్యాలీలు నిర్వ హించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్ లో డెంగ్యూ, మలేరియా, డయేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రతి శుక్రవారం గ్రామ పంచాయతీలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.

## కోడి పందాలు ఆడుతున్న ఆరుగురు మంది అరెస్ట్: ఎస్ఐ రాజేష్



**సీతానగరం, జూలై 25, మేజర్ న్యూస్:** మండలంలోని కోడిపందాలు ఆడుతున్న 6 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ ఎం రాజేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన అందించిన వివరాలు ప్రకారం తామరఖండి గ్రామానికి వెలుపల కోడిపందాలు జరుగు చున్నట్లు సమాచారం తెలియ డంతో వెంటనే దాడులు చేసి 6 మందిని పట్టుకొని వారి వద్దనుండి 17వేల300 రూపాయలను, 5 కోడిపుంజులను స్వాధీనం చేసుకు న్నట్లు అనంతరం కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## మొదటి శ్రావణమాస పూజలు



**పార్వతీపురం, జూలై 25,మేజర్ న్యూస్ :** పార్వతిపురం మన్యం జిల్లా లచ్చిరాజుపేట గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి , శ్రీ అయ్యప్ప స్వామి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి సమేత కాశి అన్నపూర్ణ దేవి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా శ్రావణమాసం పూజలు ఘనంగా జరిగాయి.ఆలయ నిర్మాణ ధర్మకర్త శ్రీ శివ స్వామి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అజయ్ స్వామి ప్రత్యేక పూజలు అభిషేకాలు , అమ్మవారికి ప్రత్యేక హారతులతో కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకి అన్నప్రసాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లచ్చిరాజుపేట గ్రామ భక్తులు సేవకులు చుట్టుపక్క గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ మహేష్ దంపతులకు సచివాలయ సిబ్బంది సన్మానం



**గరుగుబిల్లి, జూలై 25, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), రోజా దంపతులకు సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర మండలాల సచి వాలయాలకు బదిలీపై వెళ్లిన ఉద్యోగులు గ్రామ సచివాలయంలో సర్పంచ్ మహేశ్వరరావు (మహేష్) రోజా దంపతులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సమావేశంలో బదిలీపై వెళుతున్న సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ మర్రాపు భారతి, ఏ ఎన్ ఎం గొట్టాపు జానకి, తదితర గ్రామ సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పలు పథకాలను ప్రజలకు సకాలంలో అందజేయడంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తమ వంతు సహకారం అందించారని పేర్కొన్నారు.సన్మాన గ్రహీత మరియు గ్రామపంచాయతీ సర్పంచ్ సర్పంచ్ మహేష్ మాట్లా డుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల కు అంద జేయడంలో సచివాలయ సిబ్బంది ఎంతో కృషి చేశారని పేర్కొ న్నారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రిక సూర్య లో రిపోర్టర్లుగా ఈ క్రింది సెంటర్‌లలో పనిచేయుటకు కావలెను.

1. గజపతినగరం 2. రాజాం
3. భోగాపురం 4. విజయనగరం రూరల్
5. గంట్యాడ 6. సాలూరు

అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు

9110383594

## గోవా గవర్నర్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన మంచిపల్లి



**పార్వతీపురం, జులై 25, మేజర్ న్యూస్ :** గోవా గవర్నర్ గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజును,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవన్ ను ఇటీవల రెడ్ క్రాస్ అధ్యక్షులు, హిందీ కళాశాల కరస్పాండెంటు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయనగరంలోని అశోక్ బంగళాలో అశోక్ గజపతిరాజును కలిసి పూలబొకేను అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అలాగే బి జే పి రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ ను ఆయన ఛాంబర్లో కలిసి బొక్ ను అందజేసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## డ్రోన్ల వినియోగంతో రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది: ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జులై 25, మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగంలో రైతుల కోసం సాంకేతిక టెక్నాలజీని ప్రవేశపెట్టి నూతన విధివిధానాలతో రైతులకు ఆదాయాన్ని పెంచేవిధంగా కూటమి ప్రభత్వం రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని ప్రోత్సహిస్తుందని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. శుక్రవారం లక్కవరపుకోట మండలం రంగారాయపురం గ్రామంలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ) వారి సౌజన్యంతో డ్రోన్ టెక్నాలజీపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గారు ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ" వ్యవసాయంలో వచ్చే ఆదాయం కన్నా పెట్టుబడి ఎక్కువవుతూన్న ఈరోజుల్లో చంద్రబాబు సీఎం గా వున్నా రోజుల్లో నే ఆధునిక వ్యవసాయానికి నాంది పలికారని,ఇప్పుడు మరింత ముందు చూపు తో వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని రైతుల ఆదాయాలు పెరిగి ఆర్ధికంగా బాగుండాలని మరియు ప్రజలందరూ ఆరోగ్యకరమైన ఆహారం తినే విధంగా వ్యవసాయ రంగంలో నూతన విధి విధానాలను ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రైతులందరూ వ్యవసాయంలో కొత్త పద్ధతులను అందుకోవాలని అందులో భాగంగా సేంద్రియ వ్యవసాయాన్ని రైతులందరు వినియోగించుకోవాలని కోరారు... డ్రోన్ వినియోగం ద్వారా 6 లేదా 7 నిమిషాల్లో ఒక ఎకరం పొలంలో పూర్తిచేయవచ్చని తెలిపారు...రైతుకు సమయంతో పాటు తక్కువ ఖర్చుతో విత్తనాలు ఎరువులు చల్లే పని డ్రోన్ తో పూర్తవుతుందని తెలిపారు.అలాగే గ్రామీణ వాతావరణానికి తగ్గట్టు 1996-97 మధ్యలోనే ఇజ్రాయెల్ టెక్నాలజీతో రైతుకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వంటి నూతన ఒరవడువలను చంద్రబాబు ప్రవేశపెట్టారని, రైతులకు వ్యవసాయం భారమైన ఈ రోజుల్లో టెక్నాలజీతో తక్కువ పెట్టుబడి అయ్యేవిధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు,మాజీ ఎంపీటీసి పిన్నింటి రమేష్, మాజీ సర్పంచ్ పిల్లా అప్పలరాజు, కొత్తవలస అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ భానులత, జిల్లా వనరుల శాఖ అధికారి భారతి,ఎప్టీసీ నిర్మల మరియు నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలో పార్వతీపురంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్



**పార్వతీపురం , జులై 25, మేజర్ న్యూస్ :** అతి త్వరలో పార్వతీపురానికి స్పోర్ట్స్ కాంప్లెక్స్ రానుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. అమరావతిలో రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండ పల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి పార్వతీపురం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం గురించి అడగ్గా, దీనికి సంబంధించిన డిపిఆర్ తయారైందని, ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా త్వరలోనే 8 కోట్లు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. గతంలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రి భూమి పూజ కూడా చేశారని వెల్లడించారు. అతి త్వరలో పార్వతీపురంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభంకానుండటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలియజేశారు.

## పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**పార్వతీపురం, జులై 25, మేజర్ న్యూస్ :** ప్రజల రక్షణ, భద్రత, నేరాలు, అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆదేశాల మేరకు పార్వతీపురం పట్టణ పోలీసు స్టేషను పరిధిలోని ఇందిరా కాలనీ లో "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ జులై25, వేకువ జామున నిర్వహించి, ఒకేసారి 170 ఇండ్లల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించినారు.నేర నియంత్రణ, గంజాయి,నాటు సారా, మద్యం అక్రమ రవాణా, నిల్వలు గుర్తించేందుకు, అనుమానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ఉదయం "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్ నిర్వహించేందుకుగాను ఇద్దరు సీఐలు, 04మంది ఎస్ఐలతోసహా, 40మంది పోలీసు సిబ్బంది, వి . ఆర్ ఓల సమన్వయంతో ఇందిరా నగర్ లోని 170 ఇండ్లల్లో సోదాలు నిర్వహించారు. 03సెర్చ్ బృందాలను ఏర్పాటు చేసి, 07సబ్ రూట్స్ను కవర్ చేస్తూ ఆకస్మిక తనిఖీలు చేశారు . ప్రతీ బృందంలోను మహిళా పోలీసులు, మహిళా పోలీసు అధికారులు ఉండే విధంగా చర్యలు చేపట్టారు. వ్యక్తులు పారిపోయేందుకు అవకాశం ఉన్న మార్గాలను ముందుగా గుర్తించి, ఆయా మార్గాలను పోలీసు బృందాలతోముందుగానే దిగ్బంధనం చేసారు. నేర చరిత్ర కలిగిన పాత నేరస్థులు పై నిఘా ఉంచి వారి జీవన విధానం, నడవడిక పై ఆరా తీసి, వారి ఇళ్ళలో తనిఖీలు చేపట్టారు. అదే విధంగా వారి వద్ద లభించిన వాహనాల రికార్డులను పరిశీలించారు. గంజాయి,మద్యం, నాటుసారా అక్రమ నిల్వలు పై సోదాలు చేసి కొత్త, అనుమానిత గల వ్యక్తులు పై ఆరా తీసి నేర నియంత్రణ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టువేసేందుకు ఈ సోదాలు నిర్వహించారు.ఈ "కార్టన్ అండ్ సెర్చ్" ఆపరేషన్లో పార్వతీపురం పట్టణ సిఐ మురళీధర్, పార్వతీపురం రూరల్ సిఐ గోవిందరావు, సీతానగరం ఎస్సై రాజేష్, టౌన్ ఎస్సైలు జగదీశ్ నాయుడు, గోవింద్, రూరల్ ఎస్సై సంతోషి, సిబ్బంది స్పెషల్ పార్టీ, సి . సి.ఏస్ వి.ఆర్.ఓ లు పాల్గొన్నారు.

## అసంక్రమిక వ్యాధుల సర్వే పటిష్టంగా నిర్వహించే దిశగా వైద్యారోగ్యశాఖ



**పార్వతీపురం, జులై 25, మేజర్ న్యూస్ :** జీవనశైలి వ్యాధులైన అసంక్రమిక వ్యాదుల వ్యాప్తి, ప్రభావం అంచనా మరియు నియంత్రణకు వైద్యారోగ్యశాఖ మరింత పటిష్టంగా చర్యలు చేపట్టనుందని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి మూడు రోజుల పాటు మంగళగిరి లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎన్.సి.డి వర్క్ షాప్ కు జిల్లా నుండి ఎన్సీడి వైద్య బృందం హాజరయ్యారు.శుక్రవారం తో ముగిసిన వర్క్ షాప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని ఆయన తెలిపారు. స్టేట్ ఎన్సీడి వైద్య బృందం వర్క్ షాప్ అజెండా ప్రకారం అసంక్రమిక వ్యాధులపై పవర్ ప్రజంటేషన్ ద్వారా వివరించారన్నారు.ఇప్పటి వరకు కొనసాగిన ఎన్సీడీ3.0 సర్వే ద్వారా రక్తపోటు,మధుమేహం, క్యాన్సర్ వ్యాదుల వ్యాప్తి ప్రభావం అంచనా వేయడం జరిగిందనీ,ఈ నివేదికలను అనుసరించి అసంక్రమిక వ్యాదుల వ్యాప్తిని ముఖ్యంగా క్యాన్సర్ ప్రభావం మరింత లోతుగా అధ్యయనం చేసి తద్వారా నియంత్రణ చర్యలు బలోపేతం చేసే దిశగా ఎన్సీడి 4.0 సర్వే చేపట్టనున్నారని తెలిపారు.దీర్ఘకాలిక వ్యాధులైన అసంక్రమిక వ్యాదుల బారిన పడి,ముఖ్యంగా క్యాన్సర్ ప్రభావం ఆందోళన కలిగించే దిశగా ఉన్నాయని వీటి నియంత్రించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రతీ ఒక్కరినీ స్క్రీనింగ్ చేసి వ్యాధి లక్షణాలు సత్వరంగా గుర్తించడం,చికిత్స,పర్యవేక్షణ తో ఎన్ఎఫ్.హెచ్ఎస్ లక్ష్యాలను చేరేందుకు ప్రధాన ధ్యేయంగా ఎన్సీడి4.0 సర్వే కు వైద్యారోగ్యశాఖ ప్రణాళిక సిద్ధం చేయనున్నారని తెలిపారు.జిల్లాల వారిగా ఎన్సీడి సర్వే జరిగిన తీరు, సవరించాల్సిన అంశాలపై సమీక్షించారన్నారు.అదే విధంగా ఎన్సీడీ పరిధిలో ఉన్న పలు ఆరోగ్య కార్యక్రమాలు,వ్యాధులపై వివరించారన్నారు.సరైన జీవనశైలి,ఆహారనియమావళి పై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి ఆయనతో పాటు ఎపిడిమియాలజిస్ట్ డా కె. సూర్య కౌశిక్,ఎన్సీడి కో ఆర్డినేటర్ డా కె.సునీల్ కుమార్,ఎఫ్ఎల్.సి ఎస్. సాయిరమణి,మెంటల్ హెల్త్ కౌన్సిలర్ కృష్ణారావు హాజరయ్యారు.

## రైతులకు రుణాలిచ్చి ఆదుకోండి: ఎమ్మెల్యే కిమిడి




**చీపురుపల్లి జులై 26 మేజర్ న్యూస్:** రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి రైతులకు రుణాలు సకాలంలో అందజేసి ఆదుకోవాలని శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. ప్రతి బ్యాంకు నుండి అవసరమైన రుణాలు రైతులకు సకాలంలో అందజేసి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా రైతు సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తుందని తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు అందజేయడం వలన వ్యవసాయ పనులకు ఉపయోగపడతాయని తద్వారా రైతు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వివి రమణమూర్తి, ఎంపీడీవో ఇప్పలవలస సురేష్, మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కొంకడివరంలో సుపరిపాలనలో "తొలిఅడుగు"

### హాజరు కానున్న ఎమ్మెల్యే జగదీశ్వరి, జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్



**గరుగుబిల్లి, జూలై 25, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొంకడివరం గ్రామంలో శనివారం నిర్వహించ నున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి కురు పాం నియోజక వర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తోపాటు, అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ లు హాజరు కానున్నారని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావు వెల్లడించారు. మండల పరిధి లోని నాగూరు గ్రామంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన విజయాలపై మరియు ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.అదే విధంగా కొంకడివరంలో నిర్వహించనున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు మధుసూదనరావు కోరారు.

## జాతి నిర్మాతలు ఉపాధ్యాయులే



**నెల్లిమర్ల, జులై 25, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని విద్యాశాఖ ఆర్జేడీ టి విజయ్ భాస్కర్ అన్నారు. నెల్లిమర్ల పట్టణ పరిధిలోని వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగా ఉపాధ్యాయ శిక్షణలో చేరిన చాత్రోపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యాభ్యాసమంటే కేవలం ర్యాంకులు, మార్కులు మాత్రమే కాదని, నిత్య జీవితంలో సత్ప్రవర్తన కూడా చదువులో ఒక భాగమని చెప్పారు. అటువంటి సత్ప్రవర్తనను విద్యార్థులకు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. చాత్రోపాధ్యాయులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని డైట్ అధ్యాపకులకు ఆర్జేడీ సూచించారు. ప్రిన్సిపాల్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఈ ఏడాది కళాశాలలో 57 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ అప్పలనాయుడు, స్టాఫ్ సెక్రటరీ చిన్నంనాయుడు, అధ్యాపకులు రమేష్, అప్పారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ నిబంధనలు పాటించాల్సిందే



**చీపురుపల్లి జూలై 26 మేజర్ న్యూస్:** ఎక్సైజ్ శాఖ నిబంధనలను బ్రాందీ షాపు యాజమాన్యాలు కచ్చితంగా పాటించాల్సిందేనని చీపురు పల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి స్పష్టం చేశారు. చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల చీపురుపల్లి, గరివిడి ప్రాంతాల్లో పలు మద్యం దుకాణాలను ఆయన సిబ్బందితో శుక్రవారం తనిఖీ చేశారు. అధిక ధరలకు మద్యం అమ్మ చూపితే చర్యలు చేపడతామన్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు నిర్వహించాలని ప్రత్యేక బృందాల ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బ్రాందీ షాపుల నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చిన తక్షణమే సంబంధిత మద్యం దుకాణాల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలలో హెచ్ సి పద్మనాభరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## బటన్ నొక్కుడు.... బాటిల్ నొక్కుడు: బాబురావు



**చీపురుపల్లి జూలై 26 మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జరిగిన మద్యం కుంభకోణంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉరితీతే సరైన శిక్ష అని మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు అభిప్రాయపడ్డారు. స్థానిక విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడుతూ కల్తీ మద్యాన్ని అమ్మకం జరిపి సుమారు 30 వేల మంది ప్రాణాలు బలికొన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఎన్నిసార్లు ఉరితీసిన తప్పులేదని బాబురావు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్రమ మద్యం, కల్తీ మద్యం రాష్ట్రంలో ఏరులై పారడంతో సామాన్యులు సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. వివిధ శాఖల దర్యాప్తులో కోట్లాది రూపాయల కుంభకోణానికి జగన్ అండ్ కంపెనీ పాల్పడినట్లు నివేదికలు సిద్ధం కావడంతో వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం పాలసీలో మార్పులు చేసి వేల కోట్లను దోచుకున్నారన్నారు. అధికారుల దర్యాప్తు మేరకు నిజనిర్ధారణ జరిపి రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం కోట్లాది రూపాయలు దోచుకున్న జగన్ మోహన్ రెడ్డి నుండి ప్రభుత్వం రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాత్రులు రప్ప రప్ప అంటూ జగన్మోహన్ రెడ్డి దాడులు చేయించి హత్యలు జరిపి పగటిపూట పరామర్శలకు వెళ్లి సాను బూతి వ్యక్తం చేయడం శోచనీయం అన్నారు. రాష్ట్రం మొత్తం మీద అన్ని ప్రచార మాధ్యమాలు లిక్కర్ స్కాంపై కోడై కూస్తుండగా సొంత ప్రచార మాధ్యం ఉండి కూడా జగన్మోహన్ రెడ్డి ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడ్డారు కాబట్టే మిన్న కుండి పోయారని ఎద్దేవా చేశారు. బటన్ నొక్కుడు బాటిల్ నొక్కుడు నినాదంతో కోట్లాది రూపాయలను కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అవినీతి సంక్షోభం రాష్ట్రంలో పేరుకుపోగా చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి సంక్షేమం ప్రస్తుతానికి జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ స్కామ్ లో దోషులైన ప్రతి ఒక్కరిపైన క్రిమినల్ కేసులు నమోదుచేసి చర్యలు చేపట్టాలని బాబురావు డిమాండ్ చేశారు.

## సంక్షేమ పాలన కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం



**పూసపాటిరేగ, జూలై 25, మేజర్ న్యూస్:** సంక్షేమ పథకాల ఆలోచన తీసుకువచ్చింది తెదేపా ప్రభుత్వమేనని ఏఎంసీ మాజీ చైర్మన్, తెదేపా సీనియర్ నాయకుడు బల్లి ముత్యాల రెడ్డి అన్నారు. బాబు షూరిటీ జాబ్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల అమలు ప్రచార కార్యక్రమంలో భాగంగా కుములి పంచాయితీలో ఇంటింటి ప్రచారాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని ముత్యాల రెడ్డి శుక్రవారం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాకే సమైక్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహనీయుడు ఎన్టీ రామారావు కూడు గూడు గుడ్డ అన్న పేరుతో సంక్షేమ పథకాలకు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లు కాగా, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలను తాజాగా కూటమి ప్రభుత్వంలో అందజేస్తున్న విషయాన్ని ముత్యాల రెడ్డి లబ్ధిదారులకు వివరించారు. రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి గత జగన్ ప్రభుత్వంలో కుంటుపడిందని, మళ్లీ అధికారంలోకి వచ్చిన తెదేపా కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి తో రాష్ట్ర అభివృద్ధి సాధిస్తుందన్న ఆశాభావాన్ని ముత్యాల రెడ్డి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నీలాపు రామ్మోహన్ రెడ్డి, చేనేత సంఘం నాయకులు కొండపల్లి లక్ష్మణరావు, చందక రామకృష్ణ, దామోదర్, పద్మావతి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రం మంజూరుతో మూడు దశాబ్దాల కల సహకారం

### భూమి పూజను నిర్వహించిన ఎమ్మెల్యే మాధవి



**పూసపాటిరేగ, జూలై 25, మేజర్ న్యూస్:** అగ్నిమాపక కేంద్రానికి నిధులు మంజూరు కావడం ద్వారా మూడు దశాబ్దాల కల సహకారం అయినట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని కొత్త కొప్పెర్ల సమీపంలో అగ్నిమాపక కేంద్రానికి ఎమ్మెల్యే లోకో నాగ మాధవి అగ్నిమాపక కేంద్రం ప్రాంతీయ అధికారి డి నిరంజన్ రెడ్డితో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ మూడు దశాబ్దాల కల అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయడం ద్వారా సహకారమైనట్లు అయిందన్నారు. అదినాతన సదుపాయాలతో రెండు అగ్నిమాపక కేంద్రాల వాహనాలతో పాటు భవంతుల నిర్మాణాలకు విపత్తుల నిర్వహణ సంస్థ నుంచి కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టడం ద్వారా నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఇటువంటి అగ్ని ప్రమాదాలు జరిగినా సకాలంలో అందుబాటులో ఉండే ఆస్కారం ఉంటుందన్నారు. ఇప్పటివరకు నెల్లిమర్ల నియోజకవర్గంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరిగిన విజయనగరం జిల్లా కేంద్రం నుంచి అగ్నిమాపక వాహనాలు వచ్చే సమయానికే జరగవలసిన నష్టం జరిగిపోవడం వలన బాధిత కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలిన పరిస్థితులు వలన ఆ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయేవి పలు విపత్తుల ఘటనలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ అగ్నిమాపక కేంద్రం మంజూరు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళ్లి తీవ్రంగా కృషి చేసినందువలన ఈ కేంద్రం మంజూరు కావడం హర్షనీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. తనకు ఎటువంటి స్వార్థం లేదని ఈ ఐదేళ్ల కాలంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా తన వంతు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీన రాజు, కోట్ల రఘు, బాల అప్పలరాజు, పతివాడ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాధిక, కొప్పెర్ల, వెంపడం, పేరాపురం, సర్పంచులు సెంఖాబత్తుల సత్తిబాబు, పిన్నింటి కుమార్, రౌతు శ్రీరామ్మూర్తి, జన సైనికురాలు బాసి దుర్గ, తెదేపా నాయకులు స్మైల్ పల్లి సింహాచలం, ఇజ్రోతు ఈశ్వర రావు, పసుపులేటి గోపి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతపై అవగాహన కార్యక్రమం



**మెరక ముడిదాం, జూలై 25, మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండలం చినబంటపల్లి గ్రామంలో శుక్రవారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆల్తి. రాంబాబు ఆధ్వర్యంలో " ఇశ్రా ఫౌండేషన్" వారిచే సామాజిక బాధ్యత, కార్యకలాపాలు అనే అంశం పై కార్యక్రమం నిర్వహించబడినది, ఈ సందర్భంగా యడ్ల. గౌరినాయుడు మొబైల్ గేమింగ్ గురించి మాట్లాడారు, వృద్ధులతో, తల్లి దండ్రులతో, ఉపాధ్యాయులతో విద్యార్థులు నమ్మకంతో మెలగాలని అన్నారు, మొబైల్ గురించి పాటలు పాడి వినిపించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిజమైన హీరోలు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్.డా.రమణయ్య పిల్లల దగ్గరే ఆసక్తి ఉంటుందని అన్నారు. పిల్లలు అర్థం చేసుకొని చదవాలనీ సూచించారు.సూర్యోదయం ప్రపంచానికి వెలుగని, సూర్యోదయం ముందునే పిల్లలు లేచి చదవాలి అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలు చదువుతున్నారని అని అనుకుంటారు కానీ వారి పుస్తకంలో ఫోన్ ఉంటుందా ! లేదా! అబ్జర్వేషన్ లో ఉండాలని కోరారు. టాటా అనే ఫౌండేషన్ పేదలకు సహాయం చేస్తుందని అన్నారు, ఇప్పుడు గొప్ప వ్యక్తులు గురించి కాకుండా సినిమా హీరోలు గురించి గొప్పగా మాట్లాడడం అలవాటుగా మారిందని అన్నారు. ఈ సందర్భంగా మంచి చెడు గురించి ఒక కథ వినిపించి అందరిని ఆకట్టుకున్నారు.

## మోసపూరిత హామీలతో మోసపోయిన మహిళలు

### బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో బడ్డుకొండ



**భోగాపురం/పూసపాటిరేగ, జూలై 25, మేజర్ న్యూస్:** అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి చంద్రబాబు ప్రభుత్వం 14 నెలల పాలనలో ప్రజలను మోసం చేసి హామీ ఇచ్చిన పథకాలను నిర్వీర్యం చేశారంటూ వైకాపా నీళ్లు మరల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. భోగాపురం మండలంలోని సవరవిల్లి, తూ డెం, కౌలువాడ, పోలిపల్లి, రావాడ, లింగాలవలస పంచాయతీలలో బాబు షూరిటీ, మోసం గ్యారంటీ విస్తృతస్థాయి ప్రచార కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కూటమి ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందంటూ బొడ్డుకొండ మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని, ఆర్థిక పరిస్థితి బాగు లేనప్పటికీ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఉన్న పథకాలనే మరో మారు కొనసాగిస్తానని జగన్ మేనిఫెస్టోలో చెప్పినప్పటికీ, చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకపోవడంతో ప్రజలు పూర్తిగా మోసపోయారని ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో వివరించారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జగన్ ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేస్తానని బూటకపు హామీలు ఇచ్చి ఇప్పుడు ఆ హామీలను అమలు చేయకుండా అన్ని పథకాలను ఇచ్చేశానని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను బడ్డు కొండ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలను నీరుగా చేయడం వలన ఏ ఒక్క మహిళ వద్ద కూడా బ్యాంకు ఖాతాల్లో నిధులు నిండుకున్నాయని, పథకాలు ఇవ్వకపోవడం వలన మహిళల బ్యాంకు ఖాతాలన్నీ జీరో అకౌంట్ లుగా మారిపోయాయి అంటూ బడ్డు కొండ విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామంటూ కూటమి ప్రభుత్వ నాయకులు గ్రామాల్లోకి వస్తే హామీలు ఇచ్చిన ప్రభుత్వ పథకాలను ఎందుకు అమలు చేయలేదంటూ నాయకులను నిలదీయాలన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ఉండి ఉత్తరాంధ్ర ప్రాంతం ఉపాధి తో పాటు వ్యాపార రంగాల్లో కూడా సస్యశ్యామలంగా ఉండేదని, కమ్మ సామాజిక వర్గాలకు మేలు చేకూర్చే విధంగా అమరావతిని అభివృద్ధి చేయడం వలన ఉత్తరాంధ్ర మరోసారి వెనుకబాటుకు గురయింది అంటూ బడ్డు కొండ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రము ఇవ్వని ప్రభుత్వ పథకాలు జగన్ ప్రభుత్వంలో ప్రజలకు అందేమని, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చేక సూపర్ సిక్స్ పథకాలను నిర్వీర్యం చేయడమే కాకుండా రైతులకు అందవలసిన పెట్టుబడి సాయంతో పాటు మిగిలిన పథకాలు కూడా అమలు కాని పరిస్థితి ఏర్పడింది అంటూ బెల్లానా విమర్శించారు. రాష్ట్రంలో ఎటువంటి సంక్షేమ పథకాల అమలు కావడం లేదని, అభివృద్ధి కూడా పూర్తిగా కుంటుపడిందని, జగన్ ప్రభుత్వంలోనే వేసిన రహదారులు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఉండేవని ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందంటూ బెల్లాన మండి. పడ్డారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఉప్పాడ శివారెడ్డి, బైరెడ్డి ప్రభాకర రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రావాడ రాజు, వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులకు న్యాయం చేసే వరకు పోరాటాలు: తమ్మినేని



**రామభద్రపురం, జూలై 25, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్లవలస, కారేడువలస గిరిజనులకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం కాకర్లవలసలో గిరిజనులతో మాట్లాడి నష్టపోయిన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల నుంచి గిరిజనులు ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని, అటువంటి వారి పొట్టకొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారుల నిర్వాహకం వలన గిరిజనులు నష్టపోవడం సమంజసమేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములపై గిరిజనులకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అయితే తాము ఎంఎస్ఎంఈ పార్కుకు వ్యతిరేకం కాదని, గిరిజనులకు న్యాయం జరగడమే తమ అభిమతమని తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుకు భూములు కేటాయించకముందే నిరు పేదలైన గిరిజన ఎలు ఈ ప్రాంతంలో భూములు సాగుచేసుకుంటున్నారని, ఇప్పుడు వారిని తొలగించాలని అనడం అవివేకమని అన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా గిరిజనులు అడవులను నమ్ముకొని అటవీభూముల పరిరక్షణ కోసం పనిచేస్తున్నారని, అటువంటి వారికి భూములపై అన్ని హక్కులు ఉంటాయని తెలిపారు. రెవెన్యూ అధికారుల నిర్వాహకం వలన గిరిజనులు ఎందుకు నష్ట పోవాలని ప్రశ్నించారు. ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గిరిజనులకు న్యాయం చేసే విధంగా తాము పోరాటాలు చేస్తామని తెలిపారు. అలాగే ఎంఎస్ఎంఈ పార్కుకు వేరేచోట స్థలం కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకుడు బలసా శ్రీను, మిర్రివలస సర్పంచ్ మజ్జి రాంబాబు, గిరిజన సంఘాల నాయకురాలు తవుడమ్మ, కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం జేసీబీలతో తొలగించిన మొక్కలను తమ్మినేని సూర్యనారాయణ పరిశీలించారు.

## గిరిజనులకు అన్యాయం చేస్తే సీపీఎం అండగా నిలుస్తుంది




**బొబ్బిలి, జూలై 25, మేజర్ న్యూస్:** రామభద్రపురం మండలం కాకర్లవలస, కారేడువలస గిరిజనులకు అన్యాయం చేస్తే అండగా పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, పిసిసి సభ్యులు మువ్వల శ్రీనివాసరావు, మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు అన్నారు. కొట్టక్కి రెవెన్యూలో ఎపిఐఐసి ఏర్పాటు చేస్తున్న ఎం.ఎస్.ఎం.ఇ పార్కు భూ బాధితులకు మద్దతుగా ఆర్డీఓ కార్యాలయం వద్ద శుక్రవారం గిరిజన రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కారేడువలస, కాకర్లవలస గ్రామాలలో నివాసముంటున్న గిరిజనులు ఎన్నో తరాల నుంచి ప్రభుత్వ భూమి సాగు చేసుకుని జీవనోపాధి పొందితే ప్రభుత్వం ఎటువంటి సమాచారం లేకుండా అన్యాయంగా తీసుకోవడం అన్యాయమన్నారు. గిరిజనులు వేసిన మామిడి, జీడీ మొక్కలను, మొక్కజొన్న పంటను ధ్వంసం చేశారని విమర్శించారు. ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేస్తున్న భూములను నష్టపరిహారం లేకుండా సమాచారం ఇవ్వకుండా ఎలా స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. గిరిజనులు భూములు సమీపంలో ఖాళీగా ఉన్న భూముకు ఉన్నప్పటికీ వాటి జోలికి వెళ్లకుండా గిరిజనులు సాగు చేసి జీవనోపాధి పొందుతున్న భూములను తీసుకోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులు భూములను వారికి అప్పగించి నాశనం చేసిన పంట, తోటలకు నష్టపరిహారం ఇవ్వాలని, లేనిచో భూములకు నష్టపరిహారం చెల్లించి వేరే చోట భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన చేస్తామన్నారు. అనంతరం ఆర్డిఓ రామ్మోహనరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, గిరిజనులు పాల్గొన్నారు.

## అపారిశుధ్యం నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలి



**రామభద్రపురం, జూలై 25, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీల్లో అపారిశుధ్యం నిర్మూళనకు ప్రజలు భాగస్వామ్యం కావాలని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కేంద్ర బృందం సభ్యులు టి.వినోద్, ఎల్. హరిత అన్నారు. మండలంలోని బూసాయవలస, జిన్నివలస సచివాలయాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం = అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సచివాలయాలు, వెల్నెస్ సెంటర్లు, చెత్త శుద్ధి కేంద్రాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీల్లో వీటి వినియోగంపై ఆరా తీశారు. చెత్త సేకరణ 6 క్షాలు, వాహనాలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, డిప్యూటీ ఎంపీడీవో మరడ వెంకటరమణ, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్, జన్నివలస గ్రామ కార్యదర్శి ఉప్పాడ శ్రావణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు 8 పంచాయతీలలో కూటమి ప్రభుత్వ అవినీతి పాలనపై ప్రచారం : ఉప్పాడ



**భోగాపురం/పూసపాటిరేగ, జూలై 25, మేజర్ న్యూస్:** ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ అవినీతి పాలనపై డిల్బర్ల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సారథ్యంలో 8 పంచాయతీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్రచార కార్యక్రమాలను రెండవ రోజు అయిన శనివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. అమటం రావివలస, గూడపు వలస, దల్లి పేట, బైరెడ్డి పాలెం, రెడ్డిక కంచేరు, చేపల కంచేరు, ముక్కాం, కొండరాజుపాలెం పంచాయతీలలో కోటమి ప్రభుత్వ అవినీతి పాలనపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## గిజబ,తోటపల్లిలో బాబు షూరిటీ మోసం గ్యారంటీపై కార్యక్రమం



**గరుగుబిల్లి, జూలై 25, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని గిజబ, తోటపల్లి గ్రామాల్లో శు క్రవారం మండల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావురావుతోపాటు గిజబ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, తోటపల్లి సర్పంచ్ ఆవాల కన్నయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల శంకరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కొండ వాసు దేవరావు, తెర్లి ఎల్లంనాయుడు, అంబటి గౌరునాయుడు,గుంట్రెడ్డి చంద్రశేఖరరావు, మరడాన అశోక్ కుమార్, తదితరులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 14 నెలల పాలన లో సూపర్ సిక్స్ హామీలు అందా యా లేదా అని అడిగి తెలుసుకున్నా రు. ఈసందర్భంగా మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు వైఫల్యాలపై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుంద న్నారు. అదే విధంగా ప్రజల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గుడ్లుతో పోషకాహార లోపం నివారణ



**విజయనగరం, మేజర్ న్యూస్ జులై 25:** పోషకాహార లోపం నివారణకు గుడ్లు మంచివని, ప్రతిఒక్కరూ రోజూ గుడ్డు తినాలని రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పదిమంది పొదుపు సంఘాల మహిళలకు ఒక్కొక్కరికీ రూ.50 వేలు విలువైన ఎగ్ కార్టులను స్థానిక టిటిడిసి మహిళా ప్రాంగణంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటి (ఎన్ఇసిసి) రాష్ట్రంలో వెయ్యి మందికి ఎగ్ కార్టులను ఉచితంగా పంపిణీ చేయడానికి ముందుకు వచ్చినందుకు అభినందనలు తెలిపారు. మొదటి విడతగా రెండు నెలల్లో 250 ఎగ్ కార్టులను పంపిణీ చేస్తున్నామని, తరువాత నెలరోజుల్లోనే మిగిలిన వాటి పంపిణీని పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం ఎక్కువగా కనిపిస్తోందని, విరివిగా, చౌకగానే లభించే గుడ్లను వినియోగించడం ద్వారా ఈ లోపం నుంచి బయట పడవచ్చునన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల సహకారంతో మహిళలను ఆర్థికంగానే కాకుండా సామాజికంగా, ఆరోగ్యపరంగా అభివృద్ది చేయడానికి ముఖ్యమంత్రి ఎన్నో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ఇన్‌ఛార్జి పిడి కె.సావిత్రి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, డిపిఎంలు, ఎపిఎంలు, ఇతర డిఆర్‌డిఏ అధికారులు, సిబ్బంది, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిల్లలకు సిలబస్ ప్రకారం బోధన చేయాలి



**బొబ్బిలి, జూలై 25, మేజర్ న్యూస్:** సిలబస్ ప్రకారం పిల్లలకు బోధన చేయాలని జిల్లా ఐసిడిఎస్ సాధికారత అభివృద్ధి అధికారి టి. విమల రాణి తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న స్వామివారి విధి 1.2 అంగన్వాడీ సెంటర్స్. బాలసదనము జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారిత అధికారి టీ విమలరాణి ఆకస్మిక తనిఖీ చేసారు. అంగన్వాడీ కేంద్రములు పని తీరు పిల్లలకు సిలబస్ ప్రకారం చెపుతున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం చుట్టూ ఉన్న గార్డెన్ లోపల వివిధ రకరకాల బొమ్మలు చూసి అంగన్వాడీ కార్యకర్త రమాదేవి.మ, వరలక్ష్మి లను ప్రశంశించారు. బొబ్బిలి ఐ సి డి ఎస్ కార్యాలయం తనిఖీ చేసి రిజిస్రర్లు నిర్వహణ కార్యాలయ చుట్టూ మొక్కలు, కిచెన్ గార్డెన్ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. బాలసదనం స్టాఫ్ తో మాట్లాడి రిజిస్టర్లు ను పరిశీలించారు. పీడీ వెంట బొబ్బిలి సీడీపీఓ జె విజయలక్ష్మి పాల్గొన్నారు.

## బాబు షూరిటీ-మోసం గ్యారంటీ



**బొబ్బిలి, జూలై 25: మేజర్ న్యూస్:** రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల ఐదవ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,మాజీ వైస్ చైర్మన్ గోళగాన రమాదేవి,వార్డు ఇంచార్జ్ మామిడి చంటి, వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు, గేదెల అప్పన్న,రుంకాన ప్రసాద్ ,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహిళలతో కిటకిటలాడిన దుర్గా దేవి దేవాలయం



**రామభద్రపురం, జూలై 25, మేజర్ న్యూస్:** మండలంలో సాయి నగర్ ఉన్న శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో శ్రావణం శుక్రవారం మొదటి మొదటివారం కావడంతో మహిళలంతా తెల్లవారు 6:00 గంటలునుండి అమ్మవారికి అభిషేకాలు కుంకుమ పూజలు ఆలయ పురోహితులు విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆలయ ధర్మకర్త లక్ష్మి అమ్మవారు శ్రావణమాసం నెల రోజులు ప్రతిరోజు పూజలు నిర్వహిస్తారు మండల కేంద్రములో మహిళలు చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రీ కోటదుర్గ ఆలయంలో శ్రావణ శోభ



**పాలకొండ, జూలై 25, మేజర్ న్యూస్:** .శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో శ్రావణ శోభ శుక్రవారం సంతరించుకుంది శ్రావణమాసం సందర్భంగా మొదటి శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారిని సంపూర్ణమైనటువంటి స్వర్ణ శోభితమైనటువంటి అలంకరణతో భక్తజనులకు దర్శనాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ బృందం వారిచే మహిళ భక్తులచే ప్రత్యేకమైన కుంకుమ పూజలు చేయించారు సుమారు 1250 మంది మహిళలు ఈ కుంకుమ పూజ అర్చనలలో పాల్గొన్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయం కిటకిటలాడింది ఏర్పాట్లను ఆలయ ఈవో సూర్యనారాయణ పర్యవేక్షించారు.

## బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ



**లక్కవరపుకోట జూలై 25 మేజర్ న్యూస్:** ఎల్.కోట మండలం, భీమాలి, గేదెలవానిపాలెం, దాసుల్లపాలెం గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమములో ప మాజీ శాసన సభ్యులు శ్రీ కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టిన జగనన్న పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ.. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు ఎంతలా నష్టపోయారు అనే విషయాన్ని ప్రజలకు వివరించారు.. ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, దీపం, ఉచిత బస్సు, వంటి హామీలు అమలుచేయకపోవడం వలన పేద ప్రజలు చాలా ఎక్కువగా ఆర్థికంగా నష్టపోయారని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమం ఎంపీపీ గేదె ల శ్రీనివాసరావు జడ్పీటీసీ వరలక్ష్మి ఎంపీటీసీ ఎడ్ల కిషోర్ కొట్యాడ మహేష్ ఎంపీటీసీ గణపతి వైస్ ఎం.వి.డి.పి వర్మ (శ్రీను రాజు), భీమాలీ సర్పంచ్ కొయ్యన కృష్ణ, మిడతాన గణేష్, గుల్లపల్లి హరీష్, గేదెలవానిపాలెం గేదెల నరసింహా నాయుడు, దాసుల్లపాలెం ముమ్మిన ప్రసాద్ అధ్యక్షతన జరిగినది.ముఖ్య నాయకులు సర్పంచ్ లు పాల్గొన్నారు

## రెండు గ్రామాలలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ



**సీతానగరం జూలై 25 మేజర్ న్యూస్:** బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ ఇంటి ఇంటికీ వంచన కార్యక్రమం లో భాగంగా మండలం ఆర్ వెంకంపేట. రామవరం గ్రామంలో పెంట సత్యనారాయణ పెంట శ్రీనివాసరావు మరియు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు గారు మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు గారు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బంకురు శంకర్రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం సెక్రెటరీ నడిమింటి రామకృష్ణ గారునియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు ఆర్.వి గారు మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు బి. తిరుపతి రావు.వై.వెంకట నాయుడు పార్టీ సీనియర్ నాయకులు వై గోపాల్ మరియు ఎంపీటీసీలు అక్కపోలు సింహాచలం గుల్ల శంకర్రావు మండల వాలంటరీ విభాగ అధ్యక్షుడు వంగపండు వేణు పార్టీ సీనియర్ నాయకులు చిల్ల రాము, బల్ల జగన్నాథం మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేసి పరిశ్రమ పెట్టాలి: ఎమ్మెల్సీ రఘురాజు

**విజయనగరం, జూలై 25, మేజర్ న్యూస్:** జిందాల్ నిర్వాసితులకు న్యాయం చేసి పరిశ్రమ పెట్టాలని ఎమ్మెల్సీ ఇందుకూరు రఘురాజు అన్నారు. స్థానిక ఐఎమ్ఏ హాల్ లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ కోట జిందాల్ పరిశ్రమలకు రైతులు ఇచ్చిన భూములు ఎం ఎస్ ఎం ఈ పార్ట్ పార్క్ ఏర్పాటు చేయాలని జిందాల్ సంస్థ చూస్తుందని, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చేస్తే రైతులంతా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ ఏర్పాటు కు రైతులు వ్యతిరేకం కాదని, పరిశ్రమ వస్తే వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కానీ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటే వారు నష్టపోశారని స్పష్టం చేశారు. భూమలిచ్చిన ఐదేళ్లులోగా పరిశ్రమ పెట్టకపోతే భూములు స్వాధీనం చేసుకునే హక్కు రైతులకు ఉంటుందన్నారు. తాటిపూడి నీరు పరిశ్రమకు ఇస్తామని ప్రభుత్వం ఒక జీవోలు, ఎక్కడినుంచి అయినా నీరు ఇస్తామని మరో జీవోలు తెలిపిందని గుర్తు చేశారు. మరోచోట అంటే ఎక్కడ నుంచి ఇస్తారని, మళ్లీ తాటిపూడి నుంచి ఇస్తారని అన్నారు. దీనివల్ల రైతులు నష్టపోతారని తెలిపారు. పరిశ్రమ వల్ల పొల్యూషన్ వస్తుంద నీ, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత కంపెనీపై ఉందన్నారు. భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని కంపెనీ ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 14 మందికి ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందని అధికారులు చెబుతున్నారని, ఇతర అంశాలకు సంబంధించి పరిహారం రావాల్సి ఉందన్నారు. ఈ విషయాల్లో రైతులకు న్యాయం చేయాలని, అప్పుడే పరిశ్రమ పెట్టాలని కోరారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీకి స్పందన



**చీపురుపల్లి జూలై 25 మేజర్ న్యూస్:** మండలంలోని రామలింగాపురం గ్రామంలో వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి మోసం చేసిన విషయాన్ని గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు, పతివాడ రాజారావు, రేవల్ల సత్తిబాబు, త్రినాథ్, జనార్ధన్, కర్రొత్తు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యపై గళమెత్తిన కౌన్సిలర్లు

**పాలకొండ, జూలై 25, మేజర్ న్యూస్:** పట్టణం లో త్రాగునీటి సమస్య అధికంగా ఉందని, నగర పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. నగర పంచాయతీ పాలకవర్గ సమావేశం శుక్రవారం చైర్ పర్సన్ ఆకుల మల్లేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యం గా పట్టణం లో 4,5పాలకొండ పట్టణ సమస్యలపై సుదీర్ఘ చర్చ...కౌన్సిలర్సకి తెలియకుండా పనుల...నగర పంచాయతీ సమావేశంలో నిప్పులు చెరిగిన కౌన్సిలర్స్... విశాలాంధ్ర...పాలకొండ... పాలకొండ నగర పంచాయతీ పాలకవర్గ సమావేశం శుక్రవారం చైర్ పర్సన్ ఆకుల మల్లేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్యం గా పట్టణం లో 4,5 వ వార్డు లలో త్రాగు నీటి సమస్య అధికంగా ఉందని, కనీసం కొళాయి ల ద్వారా చుక్క నీరు రావడం లేదని అధికారులు ను నిలాదీశారు. సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది,సమస్యలపై పార్టీలకు అతీతంగా కౌన్సిలర్స్ నిప్పులు చెరిగారు ఒకానొక దశలో సభ్యులు కురిపించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక పలువురు అధికారులు సిబ్బంది నీళ్లు నమిలారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాలువాలలో పూడిక తీతకు 23 లక్షలు నిధులు మంజూరు చేయగా అందులో రెండు దోమల నిర్మూలన యంత్రాలు కొత్తవి కొనుగోలు చేయమని స్థానిక శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ సూచించారని సభ్యులు వెలమల మన్మధరావు దుప్పాడ పాపి నాయుడు కడగల వెంకటరమణ లు ప్రస్తావన చేశారు ఈ సమావేశంలో మరో రెండు కొత్తవి కొనుగోలు చేసేందుకు అధికారులు నిర్ణయించారని గతంలో కొత్తవి కొన్నారా లేదా అని సభ్యులు ప్రశ్నించారు అప్పుడు ఎందుకు కొనలేదు అని ఆ నిధులు ఏమి అయ్యాయి అని పూర్తి ఆధారాలు సభ్యులకు ఇవ్వాలని పట్టు పట్టారు,23 లక్షలు పూర్తిగా పూడికతీతకే ఖర్చు చేశామని ఏఈ దేవి వరప్రసాద్ తెలుపగా ఇంతవరకు సభ్యులకు ఎందుకు తెలియజేయలేదని ప్రశ్నించారు కమిషనర్ రత్నరాజు జోక్యం చేసుకొని పూర్తి ఆధారాలు సభ్యులకు అందజేస్తామని తెలిపారు, పట్టణంలో వీధి దీపాలు వేస్తామని ప్రతి సమావేశంలోనే నిధులు కేటాయిస్తున్నారని ఏ వీధిలో చూసినా అంధకారమే ఉన్నదని సభ్యులు అందరూ ముకుమ్మడిగా నిలదీశారు రాత్రి వేళలలో వీధి దీపాలు ఎక్కడ వెలగడం లేదని కనీసం ఈ సమావేశంలో కేటాయించిన నిధులతోనైనా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు,పాలకొండ నగర పంచాయతీకి అత్యంత ఎక్కువగా రావలసిన ఆదాయం మార్కెట్ షాపుల పై రావలసి ఉందని దీనిపై ఎందుకు దృష్టి సారించడం లేదని 12వ వార్డు ప్రతినిధి కోడెం విజయకుమార్ అధికారులను గట్టిగా నిలదీశారు,ఈ షాపుల లీజుల లో అక్రమాలు భారీగా ఉన్నాయని దీనిపై దర్యాప్తు చేయాలని పట్టుబట్టారు, తక్కువ మొత్తంలో లీజుకు పొందిన వ్యక్తులు తిరిగి అధిక అద్దెలకు షాపులు ఇస్తున్నారని మరికొంతమంది లక్షలలో నగర పంచాయతీ షాపులను బహిరంగంగా అమ్ముకుంటున్నారని దీనిపై ఏమి సమాధానం చెప్తారని నిలదీశారు,సమగ్ర విచారణ చేపట్టి నిబంధనలకు లోబడి బహిరంగ వేలం వేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ అంశంపై కమిషనర్ బదులిస్తూ దీనిపై సిబ్బందితో పూర్తి వివరాలు సేకరించి నిబంధనలు అమలు చేస్తానని



అన్నారు,4,5వార్డులలో త్రాగునీటి సమస్య తీవ్రంగా తాండవిస్తుందని ఇప్పటికైనా త్రాగు నీటి కష్టాలు తీర్చాలని కౌన్సిలర్లు వెలమల మన్మధరావు,కొరికన గంగు నాయుడు,సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు,పాత రక్షిత నీటి వ్యవస్థ కావడంతో త్రాగు నీటి సమస్య ఉందని నానమృత్ పనులు చేస్తేనే గాని పూర్తిస్థాయిలో త్రాగునీరు అందుతుందని ఏఈ సమాధానం తెలిపారు,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా కొళాయిలు ఏర్పాటు చేయాలని సూచించారు కొళాయిల ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ బదులిచ్చారు,కొత్త కొలాయిలు ఏర్పాటు అంశాన్ని,సభ్యులకు తెలియపరచకుండా ఎజెండాలో పొందుపరచడం తగదని కౌన్సిలర్ కాంతారావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు బత్తుల వాని చెరువులో డంపింగ్ యార్డ్ వద్దు అంటూ జల వనరుల శాఖ అధికారులు లేక రాసినందున దీనిపై ఏం చేయాలో తెలపాలని కమీషనర్ రత్నరాజు సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు,దీనిపై వెలమల మన్మధరావు బదులిస్తూ అధికార పార్టీకి చెందిన సభ్యులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని సూచించారు,ఇది ప్రజల సమస్య కావడంతో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు పాలకవర్గము అంతా సమిష్టిగా కృషి చేద్దామని ఆయన సమావేశంలో తెలిపారు,వడమ కళ్యాణి కోనేరు గట్టుపై శివాలయం నిర్మాణానికి పాలకవర్గం తీర్మానించిన రెవెన్యూ అధికారులు అడ్డుకోవడం పాలకవర్గాన్ని చిన్న చూపు చూడడం సమంజసం కాదని సభ్యుడు తూముల లక్ష్మణరావు తో పాటు పలువురు సమావేశంలో గట్టిగా నిలదీశారు,పట్టణంలో పలు చెరువులు వద్ద దేవాలయాలు ఇప్పటికే వెలిశాయని ఇక్కడే ఎందుకు ఆపుతున్నారని సభ్యులు ప్రశ్నించారు,దీనిపై కమిషనర్ సమాధానం ఇస్తూ హైకోర్టు పరిధిలో కేసు ఉంది అని సమాధానం ఇచ్చారు,గత ఆరు నెలలుగా నగర పంచాయతీకి ఎంతో ఉపయోగకరమైనటువంటి కొత్త ట్రాక్టర్లను తొట్టెలను కొనుగోలు చేయమని చెప్తున్నా మరమ్మత్తులకే ఎందుకు మెగ్గుచూపుతున్నారని సభ్యులు ప్రశ్నించారు,కొత్తవి కొనేందుకు ప్రభుత్వం అనుమతి లేదని కమిషనర్ బదులు ఇచ్చారు,అలాగే వెంకటరాయుడు కోనేరు లీజు వ్యవహారం క్యాన్సల్ చేయమని కౌన్సిలర్స్ అందరూ తిరస్కరించారు,ఈ సమావేశంలో 46 అంశాలను పొందుపరచగా అభివృద్ధి పనులను ఆమోదిస్తూ సమావేశం నిర్ణయం తీసుకుంది,ఈ సమావేశంలో కౌన్సిలర్స్ గంట సంతోష్ కుమార్ రాంబాబు నీలాపు శ్రీనివాసరావు కొంచాడ అరుణ కుమార్ పల్లా భానుబాబు ఓ ఆప్షన్ సభ్యులు కైలాష్ సాహెూ కొండదాడి విజయకుమార్ బుక్కురు దుర్గారావు,నగర పంచాయతీ అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది,సమస్యలపై పార్టీలకు అతీతంగా కౌన్సిలర్స్ నిప్పులు చెరిగారు ఒకానొక దశలో సభ్యులు కురిపించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక పలువురు అధికారులు సిబ్బంది నీళ్లు నమిలారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాలువాలలో పూడిక తీతకు 23 లక్షలు నిధులు మంజూరు చేయగా అందులో రెండు దోమల నిర్మూలన యంత్రాలు కొత్తవి కొనుగోలు చేయమని స్థానిక శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ సూచించారని సభ్యులు వెలమల మన్మధరావు దుప్పాడ పాపి నాయుడు కడగల వెంకటరమణ లు ప్రస్తావన చేశారు ఈ సమావేశంలో మరో రెండు కొత్తవి కొనుగోలు చేసేందుకు అధికారులు నిర్ణయించారని గతంలో కొత్తవి కొన్నారా లేదా అని సభ్యులు ప్రశ్నించారు అప్పుడు ఎందుకు కొనలేదు అని ఆ నిధులు ఏమి అయ్యాయి అని పూర్తి ఆధారాలు సభ్యులకు ఇవ్వాలని పట్టు పట్టారు,23 లక్షలు పూర్తిగా పూడికతీతకే ఖర్చు చేశామని ఏఈ దేవి వరప్రసాద్ తెలుపగా ఇంతవరకు సభ్యులకు ఎందుకు తెలియజేయలేదని ప్రశ్నించారు కమిషనర్ రత్నరాజు జోక్యం చేసుకొని పూర్తి ఆధారాలు సభ్యులకు అందజేస్తామని తెలిపారు, పట్టణంలో వీధి దీపాలు వేస్తామని ప్రతి సమావేశంలోనే నిధులు కేటాయిస్తున్నారని ఏ వీధిలో చూసినా అంధకారమే ఉన్నదని సభ్యులు అందరూ ముకుమ్మడిగా నిలదీశారు రాత్రి వేళలలో వీధి దీపాలు ఎక్కడ వెలగడం లేదని కనీసం ఈ సమావేశంలో కేటాయించిన నిధులతోనైనా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు,పాలకొండ నగర పంచాయతీకి అత్యంత ఎక్కువగా రావలసిన ఆదాయం మార్కెట్ షాపుల పై రావలసి ఉందని దీనిపై ఎందుకు దృష్టి సారించడం లేదని 12వ వార్డు ప్రతినిధి కోడెం విజయకుమార్ అధికారులను గట్టిగా నిలదీశారు,ఈ షాపుల లీజుల లో అక్రమాలు భారీగా ఉన్నాయని దీనిపై దర్యాప్తు చేయాలని పట్టుబట్టారు, తక్కువ మొత్తంలో లీజుకు పొందిన వ్యక్తులు తిరిగి అధిక అద్దెలకు షాపులు ఇస్తున్నారని మరికొంతమంది లక్షలలో నగర పంచాయతీ షాపులను బహిరంగంగా అమ్ముకుంటున్నారని దీనిపై ఏమి సమాధానం చెప్తారని నిలదీశారు,సమగ్ర విచారణ చేపట్టి నిబంధనలకు లోబడి బహిరంగ వేలం వేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ అంశంపై కమిషనర్ బదులిస్తూ దీనిపై సిబ్బందితో పూర్తి వివరాలు సేకరించి నిబంధనలు అమలు చేస్తానని అన్నారు,4,5వార్డులలో త్రాగునీటి సమస్య తీవ్రంగా తాండవిస్తుందని ఇప్పటికైనా త్రాగు నీటి కష్టాలు తీర్చాలని కౌన్సిలర్లు వెలమల మన్మధరావు,కొరికన గంగు నాయుడు,సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు,పాత రక్షిత నీటి వ్యవస్థ కావడంతో త్రాగు నీటి సమస్య ఉందని నానమృత్ పనులు చేస్తేనే గాని పూర్తిస్థాయిలో త్రాగునీరు అందుతుందని ఏఈ సమాధానం తెలిపారు,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా కొళాయిలు ఏర్పాటు చేయాలని సూచించారు కొళాయిల ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ బదులిచ్చారు,కొత్త కొలాయిలు ఏర్పాటు అంశాన్ని,సభ్యులకు తెలియపరచకుండా ఎజెండాలో పొందుపరచడం తగదని కౌన్సిలర్ కాంతారావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు బత్తుల వాని చెరువులో డంపింగ్ యార్డ్ వద్దు అంటూ జల వనరుల శాఖ అధికారులు లేక రాసినందున దీనిపై ఏం చేయాలో తెలపాలని కమీషనర్ రత్నరాజు సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు,దీనిపై వెలమల మన్మధరావు బదులిస్తూ అధికార పార్టీకి చెందిన సభ్యులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని సూచించారు,ఇది ప్రజల సమస్య కావడంతో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు పాలకవర్గము అంతా సమిష్టిగా కృషి చేద్దామని ఆయన సమావేశంలో తెలిపారు,వడమ కళ్యాణి కోనేరు గట్టుపై శివాలయం నిర్మాణానికి పాలకవర్గం తీర్మానించిన రెవెన్యూ అధికారులు అడ్డుకోవడం పాలకవర్గాన్ని చిన్న చూపు చూడడం సమంజసం కాదని సభ్యుడు తూముల లక్ష్మణరావు తో పాటు పలువురు సమావేశంలో గట్టిగా నిలదీశారు,పట్టణంలో పలు చెరువులు వద్ద దేవాలయాలు ఇప్పటికే వెలిశాయని ఇక్కడే ఎందుకు ఆపుతున్నారని సభ్యులు ప్రశ్నించారు,దీనిపై కమిషనర్ సమాధానం ఇస్తూ హైకోర్టు పరిధిలో కేసు ఉంది అని సమాధానం ఇచ్చారు,గత ఆరు నెలలుగా నగర పంచాయతీకి ఎంతో ఉపయోగకరమైనటువంటి కొత్త ట్రాక్టర్లను తొట్టెలను కొనుగోలు చేయమని చెప్తున్నా మరమ్మత్తులకే ఎందుకు మెగ్గుచూపుతున్నారని సభ్యులు ప్రశ్నించారు,కొత్తవి కొనేందుకు ప్రభుత్వం అనుమతి లేదని కమిషనర్ బదులు ఇచ్చారు,అలాగే వెంకటరాయుడు కోనేరు లీజు వ్యవహారం క్యాన్సల్ చేయమని కౌన్సిలర్స్ అందరూ తిరస్కరించారు,ఈ సమావేశంలో 46 అంశాలను పొందుపరచగా అభివృద్ధి పనులను ఆమోదిస్తూ సమావేశం నిర్ణయం తీసుకుంది,ఈ సమావేశంలో కౌన్సిలర్స్ గంట సంతోష్ కుమార్ రాంబాబు నీలాపు శ్రీనివాసరావు కొంచాడ అరుణ కుమార్ పల్లా భానుబాబు ఓ ఆప్షన్ సభ్యులు కైలాష్ సాహెూ కొండదాడి విజయకుమార్ బుక్కురు దుర్గారావు,నగర పంచాయతీ అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అందరికీ న్యాయం: ఎమ్మెల్యే కిమిడి

**చీపురుపల్లి జూలై 25 మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయంలో అందరికీ న్యాయం జరుగుతుందని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. మండలంలోని కర్లం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిమిడి కళావెంకట రావు రూ.20 లక్షలతో పూర్తి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. కర్లం గ్రామంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనుందని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె త్రిమూర్తుల రాజు, రౌతు కాము నాయుడు, బాణాన రామకృష్ణ, కెల్ల రామారావు, దుగ్గు రామక్రిష్ణ, రామచంద్రుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు



**లక్కవరపుకోట జూలై 25 మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండలం కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా మహిళలు వేదపండితులు అక్కా జ్యోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీదేవికి కుంకుమ పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రావణమాసం యొక్క విశిష్టతను ఈ మాసంలో వరలక్ష్మిని దేవి వ్రతాలు చేయడం వలన కలిగే శుభ ఫలితాలను భక్తులకు వివరించారు మహిళలకు సిరిసంపదలు సౌభాగ్యాన్ని ప్రసాదించాలీ అని అమ్మవారికి ఈ మాసం లో పూజలు చేయడం అన వాయితీ గా వస్తుందని ఆయన తెలిపారు ఆగష్టు 8 వ తేదీన వరలక్ష్మి వ్రతం అష్ట లక్ష్మి వ్రతం జరుపుకుంటారని శ్రీ హరి శర్మ తెలిపారు

# గంజాయి, మద్యం మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు




**నర్సీపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కళాశాలలు గ్రామాలలో ముమ్మరంగా ప్రజలకు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నాసా ముక్తి భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు, నర్సీపట్నం సబ్ డివిజనల్ పోలీస్‌ఆఫీసర్ నర్సీపట్నం డి.ఎస్.పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో , నర్సీపట్నం టౌన్ పోలీసులు తో కలిసి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.

ఈ సంధర్భముగా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలైన గంజాయి, మద్యంకు మరియు ధూమపానంకు దూరంగా ఉండాలని, అదే విధంగా డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, అతి వేగంగా బండిని నడపవద్దని, యాక్సిడెంట్ లు వల్ల జరిగే అనార్థాలు గురించి తెలియచేస్తూ. ఈవిటేజింగ్ పోక్స్. సైబర్ క్రైమ్ , క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ , కేసులు గురించి స్టూడెంట్ లకు చట్టాల పై అవగాహన కలిగిస్తూ, ఏదైనా నేరంలో స్టూడెంట్స్ అనే వారు ఉంటే, వారికి భవిష్యత్తులో కలిగే ఇబ్బందులు గురించి వివరించినారు. ప్రలోభాలకు గురై లోన్ ఆప్స్ జాబ్స్ ఫ్రాడ్స్ వంటి యాప్ లకు దూరంగా ఉండాలని డిఎస్పి వివరించారు విద్యార్థులు కు భవిష్యత్తులో ఎదగాలి మంచి ఉద్యోగాలు ఎలా పొందాలి కుటుంబ సభ్యులకు మంచి పేరు ఎలా తీసుకురావాలని అంశాలపై డిఎస్పి విద్యార్థులను ఆలోచింపజేసే సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎవరైనా జాబ్ ఇప్పిస్తామని, డబ్బులు కట్టమని చెప్పినా, నమ్మవద్దని అది అంతా మోసం అని, అవి అన్నీ నమ్మి మీరు మోసపోవద్దని వివరించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పట్టణ పోలీసులు ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ అంబేద్కర్‌కు శుభాకాంక్షలు



**రావికమతం, జూలై 25, మేజర్‌న్యూస్:** తహసీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అంబేద్కర్కు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గూటలా చిన్న శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తాసిల్దార్ అంబేద్కర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా మండలంలో రెవెన్యూ సంబంధిత సేవలను ప్రజలకు నిర్దేశించిన కాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రైతుల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన



**రావికమతం, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోటలో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ 27 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేసింది.. ఈ నిధులతో నిర్మించనున్న మరుగుదొడ్ల స్థలాల గుర్తించేందుకు సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా ఈవో జ్యోతిస్వరరెడ్డి, లు గ్రామంలో పర్యటించారు ప్రాథమికంగా నీటి సౌకర్యము ఉన్న నాలుగు ప్రాంతాలను పరిశీలించారు. నీటి సౌకర్యం అన్న 9 ప్రాంతాలలో నాలుగు చొప్పున 36 మరుగుదొడ్లు నిర్మించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఉత్తర్వులు జారీ చేసిందని మండల గ్రామీణ నీటి సరఫరా విభాగా అసిస్టెంట్ ఇంజనీర్ భగవంత రావు తెలిపారు స్థల సమీకరణ పూర్తయిన తర్వాత నిర్మాణ పనులు చేపడతామని ఆయన తెలిపారు.

## వృద్ధుడు కనిపించలేదన్న ఫిర్యాదుపై కేసు నమోదు

### : ఎస్ ఐ రఘువర్మ



**రావికమతం, జూలై 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి చెందిన అద్దిపల్లి అప్పారావు 70 కనిపించలేదన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం రఘువర్మ శుక్రవారం తెలిపారు. ఈనెల 18 నుంచి తన తండ్రి కనబడలేదని ఇంటి నుంచి వెళ్లే సమయంలో తెల్ల లాల్చి ఆఫ్ నిక్కర్ ధరించరని కుమారుడు అప్పలనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ ఫోటోలో నీ వ్యక్తిని గుర్తించిన ఎడల 9440904214 మొబైల్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారాన్ని తెలియజేయాలని ఆయన కోరారు.

## ఫ్రీ స్కూల్ పిల్లలు పెంచాలి

### ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరక్టర్ ఎన్.సూర్యలక్ష్మి



**కశింకోట, జూలై 25, మేజర్‌న్యూస్:** అంగన్వాడీలో ఫ్రీ స్కూల్ పిల్లలు పెంచాలని ఐ సి డి ఎస్ ప్రాజెక్టు డైరక్టర్ ఎన్. సూర్య లక్ష్మి అన్నారు, మండల కేంద్రం కశింకోట పలు అంగన్వాడీ కేంద్రలును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలకు స్టాక్ లు సమాయానికి ఇవ్వాలి అన్నారు,పిల్లలుకు అట పాటలు నేర్పంచాలి అన్నారు, ఈ కార్యక్రమం సూపర్ వైజర్ అంగన్వాడీ కార్యకర్తలు సంతోషి, శ్యామల,గర్భిణీ, బాలింతలు పాలుగున్నారు.

## చినపాచిల హైస్కూల్ చైర్మన్‌గా బంటు నాగమణి



**రావికమతం, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలో చినపాచిల హై స్కూల్ చైర్మన్ గా బంటు నాగమణి, వైస్ చైర్మన్‌గా కరణం ఈశ్వర రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతవరకు చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న ముచ్చర్ల ధనంజయ్ కుమార్తె పదవ తరగతి పూర్తి కావడంతో వేరొక పాఠశాలకు వెళ్లిపోయారు. దీంతో ధనంజయ్ సభ్యత్వం కోల్పోయారు. నిబంధనల ప్రకారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే ఈ పదవి నిర్వహించాల్సి ఉంది. ధనంజయ్ కుమారుడు ఈ పాఠశాలలో లేనందున ప్రధానోపాధ్యాయురాలు విజయశ్రీ కొత్త చైర్మన్ ఎంపిక కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ఎన్నికలలో ఇంతవరకు వైస్ చైర్మన్ గా పనిచేస్తున్న బంటు నాగమణి చైర్మన్ గాను, వైస్ చైర్మన్ గా కరణం ఈశ్వరరావును 13 మంది మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 బ్రహ్మాజీ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు పాల్గొన్నారు.

## చిప్పాడ గ్రామంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**అచ్చుతాపురం, జూలై 25, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజవర్గంలో అచ్యుతాపురం మండలం చిప్పాడ గ్రామాలలో సుపరి పాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పాటు సుపరిపాలన అందించిందని, ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు అభివృద్ధి ఏంటో ఈ ఒక్క సంవత్సరం కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చూపించారని, తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అందించడం జరిగిందని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఈ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని, నెలరోజుల పాటు సుపరిపాలన కార్యక్రమంపై ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడు గారు చేపడుతున్న కార్యక్రమాలపై ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీలా తులసిరాం, సీనియర్ నాయకులు లాలం రాము,మండల ఉపాధ్యక్షులు దేశంశెట్టి వెంకటరమణ,గ్రామ శాఖ అధ్యక్షులు రాజాన రామునాయుడు,లాలం రమణ, ధర్మిరెడ్డీ నాయుడు బాబు, నియోజవర్గ ఐటీడీపీ కన్వీనర్ పతివాడ చిన్నయ్య నాయుడు, వైస్ సర్పంచ్ శ్రీనివాస్ , రాజాన అప్పారావు, రాజాన రామోజీ,జగ్గారావు,రాము తదితరులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు కుటుంబ సభ్యులు భారీ స్థాయిలో పాల్గొన్నారు...

# రాష్ట్రంలోని 9,098 ఆలయాలకి 772 కోట్లతో పునర్నిర్మాణం

**- జిల్లాలో ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది**

**- రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి**



**శ్రీకాకుళం, జూలై 25, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఆలయాల పునర్నిర్మాణం చేపడుతున్నట్లు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లాకు విచ్చేసిన ఆయన ముందుగా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని, శ్రీకూర్మంలో ఉన్న శ్రీకూర్మనాధ స్వామి వారిని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ తో కలసి దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదట అమలు చేసింది ఎన్టీఆర్ భరోసా నెల నెల ఇచ్చే వివిధ రకాల ఫించన్లు ప్రతీ నెల 1వ తేదీ నాటికే ఇస్తున్నామని, ఒక వేళ 1వ తేదీ సెలవు దినమైతే ముందు రోజే ఫించన్లు సచివాలయ సిబ్బంది, ఉద్యోగుల ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. గతంలో గ్యాస్ స్టౌవ్ లు మహిళలకు అందించగా ప్రస్తుతం దీపం పథకం ద్వారా రెండు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం కింది ఒకే ఇంటిలో ఎంత మంది ఉంటే అందరికి వర్తింపజేసి వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసినట్లు చెప్పారు. భారత దేశానికి, మహిళలకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలో ఎక్కడికైనా వెళ్ల వచ్చున్నారు. రైతులకు అన్నదాత సుఖీ భవ కేంద్రం ప్రభుత్వం మూడు విడతలలో ఒక్కొక్క రైతుకి 6 వేల రూపాయలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలతో మొత్తం రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు చొప్పున మూడు విడతలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల నుండే అమలు చేయడం జరుగుతోందన్నారు. రైతుల జాబితా ఇప్పటికే సేకరించినట్లు చెప్పారు. రైతులకు పాసు పుస్తకాలు రాజముద్రతో ఉన్న పుస్తకాలను భూమి ఎవరిదైదే వారి పేరునే పాసు పుస్తకాలు రైతులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి కేబినెట్ సమావేశంలోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట రద్దు చేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లే కాకుండా హామీలు ఇవ్వనివి కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఒక వేధికగా చేసుకొని చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోవడానికి సుదూర ప్రాంతం నుండి శాసన సభ్యులు గొండు శంకర్ తో పాల్గొంటున్న ట్లు చెప్పారు. ఒక్క రోజే 76 వేల కోట్లు రూపాయలతో విశాఖలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రంలోని 9,098 ఆలయాలకి 772 కోట్లతో పునర్నిర్మాణం చేయనున్నట్లు వివరించారు. 5523 దూప దీప నైవేద్యాలకి పది వేల రూపాయలు చొప్పున ఇస్తున్నట్లు చెప్పారు. రూ.66.27 కోట్లు ఖర్చు అవుతున్నట్లు చెప్పారు.

జిల్లాతో పాటు నియోజక వర్గంలో దూప దీప నైవేద్యాల కింద కొత్తగా ఐదు ఇచ్చినట్లు చెప్పారు. పునర్నిర్మాణం కింద మూడు ఆలయాలు ఉన్నాయని, వీటికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రతిపాదనలు తయారు చేసినట్లు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ తోడుగా ఉంటూ అండగా ఉంటుందన్నారు. ఆద్యాత్మిక పరంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జాల్లాలో పునర్నిర్మాణానికి కోటి 96 లక్షలు ఇచ్చి ప్రారంభినట్లు చెప్పారు. 20 కొత్త పనులకు రూ.12.75 కోట్లు మంజూరు చేయడమైనదని, దూప దీప నైవేద్యాలకు 157 ఆలయాల్లో 10 వేలు చొప్పున ఇవ్వడం జరుతుందన్నారు. శ్రీకాకుళం నియోజక వర్గంలో వృద్ధాప్య ఫించన్లు కలిపి 16 వేల 151, వితంతు, వికలాంగ, చేనేత, మత్స్య కార, గీత కార్మికులు, అభయ హస్తం, ఒంటరి మహిళా, తదితరమైనవి కలిపి 33, 703 పంపిణీ చేసినట్లు వివరించారు. దాదాపు ప్రతీ నెల రూ.14,20,55,000/-లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీపం పథకం కింద 4,05,640 మందికి, తల్లికి వందనం కింద 45805 మందికి 59,54,65,000 రూపాయలు జమ ప్రతీ విషయంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. శ్రీ సూర్యనారాయణ స్వామి వారి

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పోలాకి, జూలై 25, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం కొల్లివలస ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలు పనిచేసి ఇటీవల జరిగిన సాధారణ ఉపాధ్యాయ బదిలీలలో రాళ్ల గోదయ్యవలస పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు చమళ్ళ వెంకటేశ్వరరావుకు, గతంలో కొల్లివలస ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయురాలు కె. తేజేశ్వరి లను గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. 8 సంవత్సరాలు పాఠశాల అభివృద్ధిలో పిల్లల అభివృద్ధిలో భాగస్వాములై, అందించిన సేవలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులుగా అందరి అభిమానాన్ని చూరగొని గణనీయమైన సేవలు అందించాలని అభినందించారు. ఈ సందర్భంగా దుశ్యాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు బైరి సుందరరావు, సాదు రాజు, బైరి మంగయ్య నాయుడు, చల్ల తవిటయ్య, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. సుభాషిని, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలుతో జిల్లాలో కొనసాగుతున్న కార్డన్ సెర్చ్ సోదాలు



**శ్రీకాకుళం, జూలై 25, మేజర్‌న్యూస్:** నేర నియంత్రణకై జిల్లాలో విస్తృతంగా కార్డన్ సెర్చ్ సోదాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు నేర నియంత్రణ, గంజాయి,నాటు సారా, మద్యం అక్రమ రవాణా, నిల్వలు గుర్తించేందుకు జిల్లాలోని పొందూరు, హిరమండలం,కొత్తూరు, వజ్రపు కొత్తూరు ,పోలిసు స్టేషనులు పరిధిలో సిఐ, ఎస్సై ల అధ్వర్యంలో పోలిసు సిబ్బందితో వారి పరిధిలో ఉన్న పలు గ్రామాలలో ఇళ్ళు , కిల్లి షాపులు, దుకాణాలు లలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నేర చరిత్ర కలిగిన పాత నేరస్థులు పై నిఘా ఉంచి వారి జీవన విధానం, నడవడిక పై ఆరా తీసి, వారి ఇళ్ళలో తనిఖీలు చేపట్టారు.ఈక్రమంలో ద్విచక్ర వాహనాలు వాహన పత్రాలు తనిఖీ చేసి సరైన రికార్డులు లేని, అనధికార వాహనాలు గుర్తించి, గంజాయి,మద్యం, నాటుసారా,మందుగుండు సామగ్రి అక్రమ నిల్వలు పై సోదాలు చేసి కొత్త, అనుమానిత గల వ్యక్తులు పై ఆరా తీసి నేర నియంత్రణ మరియు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేస్తున్న జిల్లా పోలీసులు.

## బాబు సూరిటి మోసం గ్యారెంటీ



**సార్వకోట, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తూరు గుమ్మపాడు గ్రామాలలో బాబు సూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు వి వంశీకృష్ణ అధ్యక్షతన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాసు ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించారు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను విఫలమయ్యారని విమర్శించారు ఎన్నికల ముందు ప్రతిసారి ప్రజలను మోసగించి మాయమాటలు చెప్పి గెలుచుకొని ఇచ్చిన హామీలను గాలికి వదిలేస్తున్నారని ముద్రించిన కరపత్రాలు ద్వారా ఇంటింటికి పంపిణీ కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమానికి స్పందన లభిస్తుంది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాడాని కృష్ణారావు సర్పంచులు సాదు కిరణ్ కే శంకర్ బాబు ఈ సై షణ్ముఖరావు కే బాబురావు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు జిల్లా కార్యదర్శి బొమ్మపాడు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కత్తిరి మోహన్రావు యువ నాయకులు ఎడ్ల రంగయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

## కేజీబివి స్పెషల్ ఆఫీసర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోండి




**కొత్తూరు, జులై 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వసప కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ పల్లా రాధిక పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశం ఆయన మాట్లాడుతూ కేజీబివిలో చదువుతున్న దళిత వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థినులకు సరైన భోజన సదుపాయం కల్పించకుండా పిల్లలు పొట్టకొడుతున్నారని ఆయన అన్నారు.అక్కడ చదువుతున్న విద్యార్థినుల చేత పనులు చేయించడం , బెదిరించడం, వేదించడం వంటి చర్యలకు స్పెషల్ ఆఫీసర్ పాల్పడు తున్నారని ఆయన ఆరోపించారు. స్పెషల్ ఆఫీసర్ వ్యతిరేక చర్యలు పై ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వైస్ యంపిపి తో సహా ఎంపిటిసిలు, పలువురు సర్పంచ్ లు యస్ ఓ అక్రమాలు పై ప్రశ్నించారని చర్యలు కోసం కలెక్టర్ కు రిపోర్ట్ చేయాలని సమావేశం డిమాండ్ చేసిందని అన్నారు. పాఠశాల లో పలు అవకతవలు జరుగుతున్న జిల్లా యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకొనడం లేదన్నారు.జేజిబివి స్పెషల్ ఆఫీసర్ రాధిక పై వచ్చిన పిర్యాధులు పై సమగ్ర శిక్ష అధికారులు నిర్వహించిన విచారణ వాస్తవాలు మరుగున పెట్టి స్పెషల్ ఆఫీసర్ కు అనుకూలంగా నివేదిక రూపొందించి వెళ్లిపోయారని ఆయన అన్నారు. విద్యార్థినుల తల్లి దండ్రులు,ప్రజా ప్రతినిధులు ఆందోళన ఫలితం గా గురువారం నిర్వహించిన దర్యాప్తు లో విద్యార్థినులు ఉపాధ్యాయులు నుండి స్పెషల్ ఆఫీసర్ అనుకూలంగా వివరాలు సేకరించడం పై సిర్ల ప్రసాద్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.విద్యార్థినులు పట్ల యస్ ఓ భాధ్యాతా రాహిత్యంగా వ్యవహ రిస్తున్న తీరుపైన, ఆమె అక్రమాలపై జిల్లా స్థాయి అధికారి చేత దర్యాప్తు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవా లని సిర్ల డిమాండ్ చేశారు. విద్యార్థినుల పౌష్టికాహారం కోసం రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన సరుకులు తరలింపు పై సమగ్ర దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే కేనిబివి పాఠశాల ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## నిర్వాసితులకు టిడిఆర్ బాండ్లు, చెక్కులు పంపిణీ - ఎమ్మెల్యే సుందరపు



**మునగపాక, జులై 25, మేజర్‌న్యూస్:** మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా టిడిఆర్ బాండ్లు లబ్ధిదారులకు.చెక్కులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి బైపాస్ రోడ్డు నుండి. అచ్చుతాపురం వరకు. రోడ్డు విస్తరణ పనులను. 18 సంవత్సరాల నుండి. సాధ్యం కాని పనిని కూటమి ప్రభుత్వ, ఏర్పాటైన తర్వాత, రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. రోడ్డు పనులు ప్రారంభం అవడం చాలా ఆనందదాయకమని. రోడ్డు వెడల్పు పనులు. మొదలు పెట్టడం ద్వారా రోడ్డు పక్క ఉన్న రైతులు ఉన్న స్థలాన్ని కోల్పోయిన చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.రోడ్డు. పనులు అభివృద్ధి చేయడం ద్వారా మా ప్రాంతం సరి వేగంగా అభివృద్ధి చెందుతుందని. ఎన్నో ప్రమాదాల. జరగకుండా. నివారించొచ్చు. రోడ్డు వెడల్పు ద్వారా. మన స్థలాలకు విలువ పెరుగుతుంది. రైతులందరూ కి సహకరించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ షేక్ అయ్యాసా, తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎంపీడీవో ఏం ఉషారాణి , మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, దొడ్డి శ్రీనివాసరావు,, కాళ్ల చంద్రమోహన్, ఏవి సత్యనారాయణ, ఆడారి శ్రీకాంత్, బొడ్డేడ అప్పలనాయుడు, మొల్లేటి ఆనంద్ , పల్లి నరసింగరావు, ఆడారి ఆనంద సన్యాసినాయుడు,రైతులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### మానవత్వాన్ని తాకిన మచ్చ

## మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన

### సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్

**అచ్చుతాపురం, జూలై 24, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలోని కోనేపాలెం గ్రామంలో నిన్న రాత్రి దారుణ ఘటన చోటు చేసుకుంది. గ్రామంలోని ఓ బిర్యానీ పాయింట్‌లో పనిచేస్తున్న మైనర్ బాలికను ఓ వ్యక్తి తన గదికి పిలిచి, అక్కడ అసభ్యంగా ప్రవర్తించినట్లు సమాచారం. ఈ ఘటన జరిగిన వెంటనే బాలిక తన తల్లిదండ్రులకు వివరించడంతో, వారు అచ్చుతాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలిక ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా, పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం మరియు ఐపీసీ సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అతన్ని అదుపులోకి తీసుకున్నా మనీ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్ తెలిపారు. పోలీసుల ప్రకారం, ఫోక్స్ సెక్షన్ 12, ఐపిసి సెక్షన్ 354, 354 ఏ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాలికకు వైద్య మరియు మానసిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిందితుడికి కఠిన శిక్ష పడాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎడతెరిపిలేని వర్షం

**డుంబ్రిగుడ, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలో శుక్రవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. తెల్లవాళ్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు చలి గాలులతో కూడిన వర్షం కురవడంతో గిరిజనులు పెద్దారు. శుక్రవారం అరుకులో జరిగే వారపు సంత వర్షపు నీటితో పూర్తిగా బురదమైన మారడంతో సంతకెళ్లిన గిరిజనులు కొనుగోలుదారులు పలు ఇబ్బందులకు గురయ్యారు. కితలంగి, పెదపాడు, గోరపూరు గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి.

## మహిళా డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు



**అరకులోయ, జూలై 25, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సమాచార హక్కు చట్టంపై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ కమీషనరేట్ ఆఫ్ కాలేజీమేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్,కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థినుల మధ్య వ్యాసరచన పోటీలు జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉండే చట్టం సమాచార హక్కు చట్టం అన్నారు.ఈ చట్టం ద్వారా అవినీతి అక్రమాలను అరికట్ట వచ్చుని,ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చుని, అదేవిధంగా ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించడానికి సహాయపడుతుందని ఆయన తెలిపారు.వ్యాసరచన పోటీలు ప్రారంభించే ముందు సమాచార హక్కు చట్టంపై విద్యార్థినులకు క్షుణంగా వివరించి అవగాహన కల్పించడం జరిగిందని ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.శశికుమార్, అధ్యాపకులు కె.ధర్మారావు, డాక్టర్ కె.స్వర్ణలత,కె. బాలరాజు,బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

### మండల వ్యవసాయ అధికారి మధుసూదన్.




**చింతపల్లి, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, మండ ల వ్యవసాయ అధికారి టీ. మధుసూదన్ అన్నారు. ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైనా శుక్రవారం వ్యవసాయ, ప్రకృతి వ్యవసా య శాఖ సిబ్బందితో కలసి చౌడేపల్లి పంచాయతీ గాడిదల మెట్ట గ్రామంలో ఏటీఎం మోడల్ ఫీల్డ్ విజిట్ చేయించా రు. 200 లీటర్ల ద్రవ జీవామృ తం ప్రదర్శన చేయించి వరి పొలంలో బీజామృతంతో నారు శుద్ధి చేయించి కొసలు తుంచి శ్రీవరి పద్ధతిలో నాట్లు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లందరు ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన పంటల ను ఉత్పత్తి చేయాలన్నారు. తక్కువ విస్తీర్ణం లో ఎక్కువ ఆదాయం వచ్చే వ్యవసాయ పద్ధతుల కోసం రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఏ పీ సీ ఎన్ ఎఫ్,అల్లూరి జిల్లా ఎన్ ఎఫ్ ఏ, కుమార్, బాబాజీ,ఎం రాజుబాబు, చింతపల్లి యూనిట్ ఇంచార్జ్ కొర్ర మోహన్ మూడు మండలాల వీ హెచ్ ఏ లు, వీ ఏ ఏ లు, ఎం పీ ఈ ఓ లు, ఐ సీ ఆర్ పీ లు, యూనిట్ ఇంచార్జ్ లు అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన దళిత రైతులు

### రాతి క్వారీ రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదు.....



**నర్సీపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో దళిత రైతులు మూడు రోజుల నుండి నిరాహార దీక్ష: అధికారుల స్పందన కరువు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. మూడు రోజులుగా ఉద్యమం చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని తెలిపారు . జి కోడూరు 332 సర్వే నెంబర్లో క్వారీ రద్దు చేయాలని రైతులు మూడు రోజుల నుంచి ఆర్డిఓ ఆఫీస్ దగ్గర నిరాహార దీక్ష చేస్తున్న పట్టించుకోని ఆర్డిఓ. దళితులన్న దళితుల ప్రాణాలు అన్న దళిత భూములన్న ఈ అధికారులకు లెక్క లేదని మైనింగ్ చేస్తున్న వాళ్లే ముఖ్యం అన్నిట్లుగా రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తా ఉన్నారు ఈ క్వారీ వల్ల ఈ దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ ఈ క్వారీ ని రద్దు చేయాలని ఏకైక డిమాండ్ తో ఈ నిరాహార దీక్ష చేస్తా అన్నారు. కాబట్టి ఈ రెవెన్యూ అధికారులు ఎన్ని రోజులు ముఖం చాటేస్తారు.అని చెప్పేసి అడుగుతున్నాం ఆర్డీవో గారు స్పందించలేదు అని చెప్పేసి నిరసనగా సాయంత్రం నాలుగు గంటల టెంటు ముగిసిన తర్వాత ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వరకు వెళ్లి అంబేద్కర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం అక్కడ ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నా ను ఉద్దేశించి ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ మెంబర్ బహుజన బొట్టా నాగరాజు మాట్లాడుతూ ఈ రెవిన్యూ అధికారులు ఈ పేద ప్రజలు ఇచ్చిన టాక్స్ ల ద్వారా జీతాలు తీసుకుంటున్నారు అనే విషయాన్ని మర్చిపోయి ఈ మైనింగ్ మాఫియాకు కొమ్ముగాస్తూ అనుకూలంగా ఈ నివేదికలు రిపోర్టులు ఇస్తున్నారు అని చెప్పేసి ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఇది సరైన పద్ధతి కాదు అని చెప్పేసి హెచ్చరించడం జరిగింది. అక్కడ నిజా నిజాలు ఎవరు భూములు అక్కడ పట్టాలు సర్వేనెంబర్ మీ రెవెన్యూ రికార్డులో ఉన్నాయి ఒకసారి కళ్ళు తెరిచి చూడండి మైనింగ్ మాఫియా కళ్ళు తో కాకుండా మీ కోళ్లతో చూడండి అని చెప్పేసి రెవెన్యూ అధికారులను నిలదీయడం హెచ్చరించడం జరిగింది . అలాగే మైనింగ్ మాఫియా మైనింగ్ దళారులు దళితుల్లో లేను పోని అపోహాలు సృష్టించి అబద్ధాల్లో సృష్టించి ఈ ఉద్యమాన్ని నీరుగా అర్చాలని ఈ మైనింగ్ బంగారాజు గారికి అప్పజెప్పాలని చూస్తా ఉన్నారు. ఈ డబ్బులు కక్కుర్తి బడికి మైనింగ్ దళారులు నీచమైన పనులు చేస్తున్నారు . సిపిఎం పార్టీ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ ఈ దీక్షని చిన్నచూపు గాని చూస్తే మరి అంత ముందుకు తీసుకెళ్లి ఈ ఉద్యమాన్ని మీరు ఊహించని స్థాయికి తీసుకెళ్తాం మా తడాఖా ఎటు చూపిస్తాము చిన్నచూపు చూస్తున్న అధికారులకు మేమంటే ఏంటో చూపిస్తాను వెంటనే క్వారీని రద్దు చేయాలి అని చెప్పేసి హెచ్చరించడం జరిగింది ఈ ర్యాలీలో బహుజన నాయకులు మట్ల చిట్టిబాబు, బహుజన ఐక్యవేదిక నాయకులు కొల్లు గంగాధర మరియు బాధ్యత రైతుల నాయకులు అప్పారావు లావరాజు పెంటయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు ప్రభుత్వం ప్రతీ ఇంటికి వంచన చేసింది

## మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు




**పార్వతీపురం, జూలై 25, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘం 16 %ం% 17 వార్డులలో ఇంటింటికి వంచన కార్యక్రమంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం చేతిలో తీవ్రంగా మోసపోతున్నాం అని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముందు నిట్టూర్చిన వార్డు ప్రజానీకం షరతులు లేని సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తాం అని నాడు చెప్పి నేడు షరతుల నెపంతో 16 %ం% 17 వార్డులలో 250 మంది తల్లులకు తల్లికి వందనం పథకం అందచేయక పోవడం ఆతల్లులను వంచించడం కదా - మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు రాష్ట్ర వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్వతీపురం పురపాలక సంఘం బెలగాం ప్రాంతంలో గల 16 %ం% 17 వార్డులలో నేడు స్థానిక కౌన్సిలర్ సంఘంరెడ్డి లక్ష్మీపార్వతి వార్డు ఇంచార్జి పద్మావతి గోళ్ళు అధ్యక్షతన ఇంటింటికి వంచన కార్యక్రమం ఘనంగా చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుపుకుని వారికి కూటమి ప్రభుత్వం పాలనలో సూపర్ సిక్స్ హామీలు అన్నీ అందాయా లేదా అని అడగగా అందలేదు అని, కూటమి ప్రభుత్వం పాలనలో నిలువునా మోసపోయాం అని వేదుల ప్రజలు ఆయన ముందు నిట్టూర్చడం జరిగినది. అనంతరం 16వ వార్డులో ప్రజల సమీక్షలో నిర్వహించిన సమావేశంలో జోగారావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఇంటింటికి వంచన చేసింది అని, మోసపూరిత హామీలతో గెలిచిన అంతరం హామీల అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ గత 14 నెలలుగా హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది అన్నారు. ఇప్పటికి అయినా మీ అందరికీ కూటమి ప్రభుత్వం ఇస్తామన్నా హామీలు అమలు జరిగేంత వరకు ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేయాలని మాజీ సీఎం వైయస్ జగన్ పిలుపు ఇవ్వడం జరిగింది అని అందుకు నేడు మేమంతా మీదగ్గరకు వచ్చి మీకు జరిగిన అన్యాయం ప్రభుత్వానికి తెలిసేలా చేసి మీకు తప్పక న్యాయం చేసేంత వరకూ ఈ ప్రభుత్వంతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇందుపూరు గున్నేశ్వరరావు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు సువ్వాడ లావణ్య, నిమ్మకాయల సుధీర్, వై త్రినాథ, నేతాజీ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్వీశెట్టి శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సఫీ, పాత గౌరీ శంకరరావు, నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు గొర్లి మాధవరావు, కోల సుధా, జలాల్, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు కాగాన ప్రకాష్, గండి భాగ్యలక్ష్మి, డి నాగరాజు, అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, పట్టణ పార్టీ కమిటీ ప్రతినిదులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారించాలి

## జిల్లా ఎస్.పి. కె.విమహేశ్వర రెడ్డి



**పలాస, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్.పి.కెవి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో గల పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి. ఆదేశించారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిసర ప్రాంత ప్రజలు సౌకర్యార్థం ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సివిల్, కుటుంబ కలహాలు, ఆస్తి, కొట్లాట, మిస్సింగ్ ఇతరత్రా అంశాలపై ఫిర్యాదులు అందాయని, ఆయా ఫిర్యాదులు పై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని జిల్లా ఎస్.పి. కె.వి. మహేశ్వర రెడ్డి సంభందిత శాఖ అధికారులను సూచించారు.

# దేశ వ్యాప్తంగా 500కి పైగా హిమాలయ బేబీకేర్ తల్లి పాలు పట్టే గదులు




**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** తల్లి మరియు శిశువు ఆరోగ్యకరమైన జీవనాన్ని ఇవ్వాలంటే, తల్లిపాలు ఇవ్వడం చాల కీలకమైనది. ఇందులో భాగంగా తల్లిపాలు ఇవ్వడం ప్రోత్సహించడంలో భాగంగా, హిమాలయ బేబీ కేర్ భారతదేశవ్యాప్తంగా 500కి పైగా తల్లి పాలు పట్టే గదులను విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. శుభ్రత, గోప్యత, తల్లి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ గదులు తల్లులకు గౌరవంతో కూడిన అనుభూతిని అందిస్తున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 502 గదులు కార్యాచరణలో ఉన్నాయి. ఈ గదులు 27 విమానాశ్రయాలు (ముంబై, బెంగళూరు, హైదరాబాద్, కోలకతా సహా), 33 ప్రధాన రైల్వే స్టేషన్లు మరియు 141 ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో 268 గదులు ఏర్పాటు చేయబడ్డాయి. హిమాలయ నిర్వహించిన సర్వే ప్రకారం, ప్రతి గది రోజుకు సగటున 30 తల్లులు ఉపయోగిస్తున్నారని తేలింది. వార్షికంగా 5.5 మిలియన్లకుపైగా తల్లులు ఈ సౌకర్యాలను ఉపయోగిస్తున్నట్లు అంచనా. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ కంపెనీ బేబీకేర్ డైరెక్టర్ శ్రీ చక్రవర్తి ఎన్ వి మాట్లాడుతూ, “తల్లుల అవసరాలు, శిశువుల శ్రేయస్సే మా లక్ష్యం. ఈ గదులు తల్లులకు కావలసిన గోప్యతను, సౌకర్యాన్ని అందించే దిశగా మేము వేసిన మరో మైలురాయి,” అని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా హిమాలయ బేబీకేర్ తల్లి-శిశు సంక్షేమాన్ని ప్రోత్సహిస్తూ, సామాజిక పరివర్తనకు మార్గం సుగమం చేస్తోంది.

# చేపల మార్కెట్ పరిశుభ్రత అందరి బాధ్యత

## : సర్పంచ్ శంకర్..



**నరసన్నపేట, జూలై 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట చేపల మార్కెట్ పరిసరాలను సర్పంచ్ బురల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. చేపల మార్కెట్ వర్తకులు, కార్మికులు మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరిసరాలు పరిశుభ్రతలో మీరంతా భాగస్వాములు కావాలని సూచించారు. చేపల వ్యర్థాలను గ్రామపంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్కు అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్మాణం చేసిన చేపల మార్కెట్ ప్లాట్ ఫారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు చేపలు కడిగే నీరు మురుగునీటి కాలువకు అనుసంధానం చేయవలసిందిగా సూచించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వార్డు సభ్యులు బోయిన సతీష్, గనగల శ్రీనివాస్ మత్స్యకార వర్తకులు కార్మికులు ఉన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**కోటబొమ్మాళి, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలోని దంత ఎంపీయుపీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసి ఇటీవల వేరువేరు గ్రామాలకు బదిలీపై వెళ్ళిన నలుగురు ఉపాధ్యాయులకు శుక్రవారం దంత పాఠశాల అవరణలో గ్రామస్థులు, ఉపాధ్యాయులు, ఎంఈవోలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో %-%1 సీహెచ్ గోవిందరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులలో పోటితత్వం ఏర్పడిరదని, క్రమశిక్షణతో వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని ఈ పాఠశాలకు గతంలో మూడు పర్యాయాలు తనిఖీలకు వచ్చానని భోధన విషయంలో గాని, రికార్డులు నిర్వహణలో కానీ ఎలాంటి సమస్యలు లేవని ఆయన అన్నారు. ఎంఈవో 2 ఎల్వీ ప్రతాప్ మాట్లాడుతూ ఈ పాఠశాలతో నాకు చిరకాల సంబందం ఉందని కురుడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసినప్పుడు ఇటు పక్కన తనిఖీలకు వచ్చేవాడినని, చక్కన్కెన భోదన ఉండేదని, ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మోగా పేటిఎం కార్యక్రమాలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమక్షంలో ఘనంగా నిర్వహిచంటం జరిగిందని దాని పట్ట ఉపాధ్యాయులు అంకిత భావం ఉందన్నారు. బదిలీపై వెళ్ళిన గొండు నారాయణరావు, డి. జోతి, గణేష్, వేణుగోపాలరావు సేవలను వారు కొనియాడారు. తమ ఉపాధ్యాయులు బదిలీపై వెల్లడంతో విద్యార్ధిని విద్యార్థులంతా కన్నీరుమున్నిరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నక్క క్రిష్ణ, శిమ్మ వెంకటరావు, జనసైనికులు దుంగ మహేష్, నక్క సోమేష్, దుబ్బ రామారావు, స్థానిక ఉపాధ్యాయులు తవిటి నాయుడు, సూర్యనారాయణ, నిర్మల, రామారావులతో పాటు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు హజరై వారి సేవలు కొనియాడారు.

# నీటి విషయంలో ప్రజలు భాద్యతగా వ్యవహరించాలి

## చింతపల్లి సర్పంచ్ పుష్పలత

### కుళాయిలకు ట్యాప్‌లు బిగించిన పంచాయతీ అధికారులు



**చింతపల్లి, జూలై 25, మేజర్‌న్యూస్:** అసలే నీటి నిల్వలు అంతంత మాత్రంగా ఉన్న చింతపల్లిలో నీటి వినియోగం విషయంలో ప్రజలంతా వ్యక్తిగత భాద్యతగా వ్యవ హరించాలని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. గ్రామంలో పంచాయతీ ద్వారా సరఫరా అవుతున్న నీరు పలు ప్రాంతా ల్లో పైపులకు ఏర్పడిన చిన్న చిన్న రంధ్రాల కారణంగానూ, అదే విధంగా కుళాయిలకు అమర్చిన ట్యాప్ లు కొన్ని చోట్ల తొలగించిన కారణంగా వృధాగా పోతున్న నీటిని నిలువరించేందుకు పంచా యతీ సర్పంచ్ పుష్పలత ఆదేశాలతో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పంచాయతీ అధికారులు చింతపల్లి గ్రామంలోని ప్రజల సౌకర్యార్థం ప్రతీ రోజు ఉదయం కుళాయిలు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం కూడా గ్రామంలో నీటిని సరఫరా చేశారు. అయితే కుళాయిలుకు ముందు భాగంలో అమర్చిన ట్యాప్ (మూత) లు లేని కారణంగా నీరు వృధాగా పోతుంది. దీనిని గమనించిన గ్రామస్తులు సమస్యను ఫోటోలు తీసి వాట్సాప్ ద్వారా సర్పంచ్ సహా, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో స్పందించిన సర్పంచ్, అధికారులు సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కుళాయిలకు ట్యాప్ (మూత) లు అమర్చారు. ఈ విధంగా వృథాగా పోతున్న నీటిని నిలువరించినందుకు కృషి చేసిన సర్పంచ్ పుష్పలత, పంచాయతీ అధికారులను ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిని

# కరెన్సీ నోట్లుతో అలంకరణ

**భీమునిపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో, శ్రావణ మొదటి శుక్రవారం సందర్భంగా భీమునిపట్నంలో మొట్టమొదటిసారిగా శ్రీ అమ్మవారికి రు.3,80,000/- కరెన్సీ నోట్లతో అలంకరణ చేయుట జరిగినది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి లలితా సహస్రనామ పారాయణ చేటు జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు పూసర్ల శ్రీనివాస్,కార్యదర్శి బొండా బాలాజీ, కోశాధికారి ఉల్లి సత్యనారాయణమూర్తి, ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులు శ్రీ ముమ్మిడిశెట్టి సునీల్, కార్యదర్శి ఉసిరికల విశ్వేశ్వరరావు, కోశాధికారి ఉసిరికల వెంకటేష్ వాసవి ప్రార్ధన మందిర సంఘ అధ్యక్షులు కట్టమూరి వెంకన్న బాబు కార్యదర్శి కంచర్ల కామేష్ కోశాధికారి బొండా కిరణ్ ఆర్యవైశ్య పెద్దలు పోలిశెట్టి వెంకటేష్, మాదా వెంకట పార్వతీశం, ఉసిరికల సతీష్, సబ్బిశెట్టి శ్రీను, గుగ్గిళ్ళ కృష్ణ శాస్త్రి, కొత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా బదిలీపై వచ్చిన సచివాలయ సిబ్బందితో అవగాహన సదస్సు

### ముఖ్య అతిధిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం




**గాజువాక, జూలై 25, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి వడ్లపూడి సచివాలయం నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం( జగన్ ) ఆధ్వర్యంలో నూతనంగా బదిలీ పై వచ్చి వార్డులో విధులు నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బంది మరియు కార్యకర్తలతో అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా వార్డు లో ఉన్న సచివాలయం సిబ్బంది తో ఆయన పరిచయం చేసుకున్నారు. అనంతరం జగన్ మాట్లాడుతూ ప్రజలు వారి అవసరాలు నిమిత్తం సచివాలయం సిబ్బందిని సంప్రదించినప్పుడు సానుకూలంగా స్పందించి వారి సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, బిజెపి జిల్లా సెక్రెటరీ లక్కరాజు సోమరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజ్, జనసేన సెక్రెటరీ భాస్కర్ రాజు, కె. నర్సింగరావు, ఇందిరా ప్రియదర్శిని,పోతల కృష్ణ, కణితి ఈశ్వరరావు, జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను, కిరణ్, సుందర్ సునీల్, వై నాగేశ్వరరావు, రంజిత్, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, మలేరియా డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఏఈ వీర్రాజు, హాస్పిటల్ సూపరిండెంట్ దొరబాబు, గోపి, సచివాలయం సిబ్బంది, సానిటరీ సిబ్బంది, ఆర్పీలు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన



**భీమునిపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం సందర్భముగా మొదటి శుక్రవారం శ్రీపద్మావతి అమ్మవారికి అభిషేకం నిర్వహించి, అనంతరం అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చన మహిళా భక్తుల స్వహస్తములతో, ఆలయ అర్చకులు అప్పలాచార్యుల పర్యవేక్షణలో ఘనంగా జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసినారు. ఈ కార్యక్రమం ఆలయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగినది.

## ఆసక్తికర బోధనతో మెరుగైన ఫలితాలు : ఎంఈఓ..



**నరసన్నపేట, జూలై 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం బుచ్చి పేట ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి 2 పేడాడ దాలినాయుడు తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆసక్తికర బోధన అందిస్తే విద్యార్థుల బోధన శక్తి పెరిగి చదువుపై ఆసక్తి కొనసాగుతుందని ఎంఈఓ అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులందరికీ ప్రభుత్వ మెనూ ప్రకారము మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా పడి ఉన్న

# పనికిరాని టైర్లను తరలించాలి

### డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి




**రావికమతం, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీలో విచ్చలవిడిగా పడి ఉన్న పనికిరాని టైర్లను తక్షణం గ్రామానికి దూరంగా తరలించాలని డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి ఆదేశించారు. కొత్తకోటలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ ప్రాంతాలలో పడివున్న పనికిరాని టైర్లు, రుబ్బు రోలు లలో దోమల లార్వాను గుర్తించేరు. వీటిని తక్షణమే సంపద తయారీ కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. అనంతరం సైఫోనాక్స్, మొలతీయన్ మిశ్రమాన్ని డ్రైనేజీలలో పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ మహిళ కోట నీలవేణి ఉప సర్పంచ్ పందల దేవా తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి విద్యార్థులకు బహుమతులు




**కోటబొమ్మాళి, జూలై 25, మేజర్‌న్యూస్:** మండల స్థాయిలో నిర్వహించిన పొగాకు వ్యతిరేక సంతకం ప్రచారంతో మండలం కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతికి చెందిన విద్యార్థులు టి. ఉదయ్, అందవరపు సుగుణశ్రీలు గెలుపొందారు. వీరికి శుక్రవారం మండల విద్యాశాఖాధికారులు గోవిందరావు, ఎల్వీ ప్రతాప్‌లు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఆర్ కె. శాంతకుమారి, మెండ మన్మధరావు తదితరులు ఉన్నారు.

## కాపుల ముఖ్యమంత్రి కోరిక కల నెరవేరింది : గుంద్ర ఫణీంద్ర నాయుడు



**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** ఏమైంది 21 కి 21 గెలిచిన ఏకైక పార్టీగా చరిత్ర సృష్టించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన కారణంగా ఈ నెల 26 నుంచి 30 వరకు జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా కుర్చీ ని అలంకరించ నున్నారు .గెలుపు రావడం లేటు అవుతుంది ఏమో కాని రావడం మాత్రం పక్కా. .పార్టీ అంటే కులం కాదు ప్రశ్నించే కలం అని జనసేన పార్టీ నిరూపించుకుంది.ఈ సారి జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ నీ గెలిపించి ముఖ్యమంత్రి అయితే మాత్రం దింపడం దేవుడు తరం కూడా కాదు.ఒక తరం ముఖ్యమంత్రిగా పది తరాలు చెప్పుకునేలా చేస్తారని రాష్ట్ర కాపు యూత్ కన్వీనర్ గుంద్ర ఫణీంద్ర నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భం 26 వ తేదీన విశాఖ పలు వార్డుల్లో బాణా సంచులు కాల్చుతూ, మిఠాయులు పంచనున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సేనాపతి వెంకటేష్,రాజా రమేష్, ముది అప్పారావు,పేపర్ నాయుడు, పోతు వెంకట ప్రసాద్ తదితర్లు పాల్గొంటున్నారు .

## గురుకులంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

### పిల్లలతో ముచ్చటించిన స్వప్నిల్ దినకర్



**బూర్జ, జూలై 25, మేజర్‌న్యూస్:** విద్యా సంస్థల్లో పారిశుధ్యం అంశంలో ఏమాత్రం రాజీ పడబోమన్నారు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్. గురువారం ఆయన కొల్లివలసలోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఆయన వెంట వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు. పాఠశాల ప్రవేశ ద్వారంలో విద్యార్థులు కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి అభిరుచులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వంటగదిని, భోజనశాల, నిల్వ గదులను పరిశీలించిన కలెక్టర్... వంటశాల పరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కిచెన్ సిబ్బంది, కేర్‌టేకర్‌ను సరిదిద్దుకోవాలని హెచ్చరించారు . గుడ్ల పరిమాణం, మెస్ రికార్డులు, నిత్యావసర సరుకుల నిల్వలు, నిర్వహణను తనిఖీ చేశారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని, పరిశుభ్రత పాటించాల్సిందేనని స్పష్టంగా సూచించారు. పర్యటన చివరలో మొక్కను నాటి హరిత హారంలో పాలుపంచుకున్నారు. విద్యాసంస్థ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బీసీ వసతిగృహాలు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ప్రిన్సిపాళ్లతో సమీక్ష నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నివారణ, ప్రతి శుక్రవారం డ్రైడే, వారానికి ఒకసారి నీటి నమూనాలు పరీక్షించాలన్న అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను త్వరితంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే కొల్లివలస పాఠశాల కోసం రూ. 2.5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నిధులను విద్యుత్ మరమ్మతులు, దోమలనివారణ వలలు ఏర్పాటు కోసం వినియోగించుకోవాలని సూచించారు.

## కొర్ర పెద్దపాడులో తాగునీటి కొరత

### ఇబ్బంది పడుతున్న పివిటిజి గిరిజనులు



**డుంబ్రిగుడ, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలోని కొర్ర పంచాయతీ పెదపాడు పి వి టి జి గ్రామంలో తాగునీటి కొరత సమస్య ఉండడంతో ఆ గ్రామస్తులు తాగునీటి కోసం పలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామంలో టాబ్లెట్ సౌకర్యం కొరకు గతంలో గ్రావిటీ పథకం నిర్మించి కుళాయిల ద్వారా తాగునీటి కల్పిస్తున్నారు. అయితే గత కొద్ది రోజులుగా గ్రావిటీ కొళాయిలు మరమ్మతుకు గురవ్వడంతో ఆ గ్రామంలో తాగునీటి కొరత ఏర్పడింది. తప్పని పరిస్థితుల్లో ఆ గ్రామానికి సమీపంలోని ఊటగెడ్డల నీటిని సేకరించి గిరిజనలు ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఊట గడ్డలోని నీరు బురద మయంగా ఉండడంతో ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మరమ్మతుకు గురైన గ్రావిటీ పథకాన్ని బాగు చేసి తాగునీటి సౌకర్యాన్ని పునరుద్ధరించాలని గిరిజనులు కోరుతున్నారు.

**వెంటనే పరమత్తు చేపట్టాలి:-** పెదపాడు గ్రామంలో గ్రావిటీ పథకాన్ని మరమ్మత్తు చేసి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ వార్డు సభ్యుడు బసన్న, గ్రామస్తులు జగన్నాథం, రామకృష్ణ డిమాండ్ చేశారు. తాగునీటి కొరత ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ విధంగా వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామన్న, రామరాజు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ కోనేరు(నెహ్రు పార్క్) అభివృద్ధికి కృషి చేస్తా



**పలాస, జూలై 25, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి, పలాస కాశీబుగ్గ జంట పట్టణాల మధ్య అతి పెద్ద విస్తీర్ణంలో గల ముత్యాలమ్మ కోనేరు (నెహ్రూ పార్క్) అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. శుక్రవారం విశ్రాంత ఉపాధ్యాయుడు బమ్మిడి నాగేశ్వరరావు సుమారు 16 వేల రూపాయల స్వంత వ్యయంతో పార్కు చుట్టూ నిర్మించిన మంచినీటి కొళాయిలను బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీకి మొట్టమొదటి చైర్మన్ గా తాను ఉన్నప్పుడు పార్కు అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, శతాబ్దాల చరిత్ర కలిగిన పార్కు ప్రదేశ ప్రాముఖ్యతను గుర్తు చేశారు. మానవ జీవితం శాశ్వతం కాదని..ఎవరు ఉన్నా లేకున్నా పార్కు మాత్రం పదిలంగా ఉంటుందని, దీనిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రతి ఒక్కరూ పార్కు అభివృద్ధికి తమ వంతు చేయూత అందివ్వాలని కోరారు. ప్రభుత్వ పరంగా పార్కు మరింత సుందరీకరణ చేసే దిశగా తన వంతు పూర్తి సహకారం ఉంటుందని దీనిపై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మున్సిపల్ కమిషనర్ నడిపేన. రామారావు దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్కు వద్ద ఉన్న మౌలిక సమస్యలైన విద్యుదీకరణ, ప్రహరీ గోడ, పిల్లల ఆట పరికరాలు, మొక్కలు పెంపకం తదితర అంశాలను వాకర్స్ క్లబ్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో పలాస కాశీబుగ్గ బ్రాండ్ ఇమేజ్ ఏమాత్రం తగ్గకుండా పార్కును అతి త్వరలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. పార్కు అభివృద్ధిలో భాగస్వామిగా నిలిచిన బమ్మిడి నాగేశ్వరరావును మెమెంటోతో పాటు దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పండిత రాజేంద్ర, హనుమంతు మురళీమోహన్ దొర, బోయిన సత్యానందం, సిహెచ్. వాసు, దడియాల నరసింహులు, లండ లక్ష్మణరావు, ఇప్పిలి చాణక్య, ధూపాన కృష్ణారావు, బెల్లాల శంకరరావు, సీరపు కృష్ణారెడ్డి, జడే మహేష్, సంతోష్ బెహరా, బందరు బుజ్జి, పేరాడ మన్మధరావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే రమణమూర్తి..



**నరసన్నపేట, జూలై 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్లో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో మాట్లాడుతూ నియోజకవర్గంలో 15 వేల బంగారు కుటుంబాలు గుర్తించడం జరిగిందని, పి ఫోర్ సర్వేలో భాగంగా కొంతమంది దాతృత్వం గల వాళ్లను గుర్తించడం జరిగిందని, కానీ వారి డేటా సేకరించడం వల్ల ప్రభుత్వ పథకాలు నష్టపోతామేమో అని ఈ జాబితాలోకి రాలేకపోతున్నారని, రాష్ట్రస్థాయిలో ఈ అంశంపై పరిశీలన చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సూచించారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి అన్నారు అనంతరము ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని, P4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాల సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది అన్నారు. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో స్థిరపడిన తెలుగు వారందరూ ఈ కార్యక్రమంలో మమేకమై నియోజకవర్గ మరియు రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో మరియు స్వర్ణాంధ్ర - విజన్ 2047 టీం తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు గ్రామస్తులు సన్మానం



**కొత్తూరు, జులై 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం గులివిందల పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెందిన ఉపాధ్యాయులు బదిలీ పై వెళ్లడం తో కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులు వారికి ఘనంగా సన్మానించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల తీర్చి దిద్దడం తో బదిలీ పై వెళ్ళిన టీచర్లు గ్రామస్తుల మన్ననలు పొందడం విశేషం. పాఠశాల లో సుదీర్ఘమ్ గా ఎనిమిది సంవత్సరాలు పనిచేసిన సి హెచ్ సురేష్ బాబు సేవలు గ్రామస్తులు ఈ సందర్భం గా కొనియాడారు. మండల స్థాయిలో గులివిందల పేట పాఠశాలను ప్రథమ స్థానం లో నిలిపిన ఉపాధ్యాయులను గ్రామస్తులు అభినందించారు. సి హెచ్ సురేష్ బాబు, కె శాంతారావు, యం సుధాకరరావు లను జ్ఞాపికలతో బహుకరించి సన్మానించారు. సమావేశం లో హెచ్ యం లలిత , టీచర్లు పుష్ప కుమారి, స్వర్ణలత రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తనిఖీలు మాత్రమే... చర్యలు శూన్యం..





**నరసన్నపేట, జూలై 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని జరుగుతున్న అక్రమ వ్యాపార కార్యకలాపాలపై అధికారులు తనిఖీలు మాత్రమే నిర్వహిస్తున్నారని, తనిఖీల్లో బయటపడ్డ లోపాలపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు వినియోగిస్తున్న అనేక రకాల వస్తువులు, ఆహార పదార్థాలు, పెట్రోలియం ఉత్పత్తులు, నిత్యవసర సరుకులు, ప్రభుత్వ సేవలు అన్ని రంగాలలో విచ్చలవిడి అవినీతి పట్టణంలో పెరిగిపోయిందని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. అధికారులు తూతూ మంత్రపు తనిఖీలు, వ్యాపారులకే అధిక లాభం కలుగుతుంది. వినియోగదారులకు భారీ నష్టాన్ని కలిగిస్తుంది. ఇటీవల పట్టణంలో జరిగిన అనేక సంఘటనలు దీనికి నిదర్శనంగా పేర్కొంటున్నారు. పెట్రోలింగ్ ఉత్పత్తిలో కల్తీలు జరుగుతున్నాయని, నాణ్యత లేదని, కొలతల్లో తేడాలు ఉన్నాయని పలుమార్లు వినియోగదారులు ఆరోపించడం పరిపాటిగా మారిపోయింది. అధికారులను మాత్రం ఎటువంటి చర్యలు లేవు, ప్రభుత్వ రేషన్ దుకాణాలపై భారీ ఆరోపణలు ఉన్నాయి. కొలతల్లో తేడాలు భారీగా జరుగుతున్నాయి. ఎరువుల, పురుగు మందులు అమ్మకాలలో భారీ ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని నాసిరకం విత్తనాలు అమ్మకాలు ఉచ్చలవిడిగా కొనసాగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో పెట్రోల్ అమ్మకాలలో కల్తీ జరుగుతుందని, నాణ్యత లోపం, కొలతల్లో లోపం ఉంటుందని పలుమార్లు వినియోగదారులు ఆవేదనల వ్యక్తం చేసినా అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని వ్యాపార కార్యకలాపాలలో కల్తీలు, నాసిరకం వస్తువులు విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతుంది. హోటల్లో రెస్టారెంట్లలో కూడా విపరీతపు కెమికల్స్ వాడకం, రంగుల వాడకం, చైనా సాల్ట్ వినియోగం, గృహ సిలిండర్ వినియోగం విచ్చలవిడిగా కొనసాగుతుంది. చర్యలు చేపట్టవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజల నుండి ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేస్తారని కానీ వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోరని, వ్యాపారులకు తమ వంతు సహకారాలు అందిస్తున్నారని అపవాదులు అన్ని వర్గాల నుండి వినిపిస్తున్నాయి. విచ్చలవిడి అవినీతి నరసన్నపేట పట్టణంలో పెరిగిపోవడం ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రియల్‌మీ 15 సిరీస్ ఆవిష్కరణ

**– మొదటిసారి ఏఐ ఎడిట్ జీనీ, ఉత్తమమైన పనితీరు..**

**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** రియల్ మీ అనేది భారత యువత లో అత్యంత పేరు గాంచిన స్మార్ట్ఫోన్ బ్రాండ్, ఈరోజు అది రియల్ మీ 15 ప్రో 5జీ, రియల్ మీ 15 5జీని ఆవిష్కరించింది. అది ఏఐ పార్టీ ఫోన్ గా పొజీషన్ చేయ్యబడినది. కొత్త కెమెరా ఎల్సిలెన్స్, ఎడ్వాన్స్డ్ ఏ ఐ మొత్తం పనితీరు ని అందిస్తుంది. విభిన్నమైన జీవన్ శైలి ని వీక్షించాలి అనుకునే యువత కోసం డిజైన్ చెయ్యబడినది. రియల్ మీ 15 సిరీస్ లో ట్రిపుల్ 50ఎంపీ ఆల్ట్రా కెమెరా లు ఉంటాయి. అవి 4కే 60ఎఫ్ పి ఎస్ వీడియో రికార్డింగ్ ని అందిస్తుంది. విభిన్నమైన క్రిస్టల్ క్లియర్ షాట్ లను ఏ యాంగిల్ నుంచి అయినా ఏ క్షణం అయినా అందిస్తుంది. అది ఏ ఐ ఇమేజింగ్ ని ప్రపంచంలో మొదటి ఏ ఐ ఎడిట్ ఇంజన్ టెక్నాలజీ తో కూడా మెరుగుపరుస్తుంది. దానితో పాటు అద్భుతమైన ఏ ఐ పార్టీ మోడ్ ని ముఖ్యంగా యువ వినియోగదారుల కోసం సృష్టించబడినది.

## TATA AIG యొక్క స్టూడెంట్ ట్రావెల్ ఇన్సూరెన్స్

**: విదేశాల్లోని విద్యార్థులను సురక్షితంగా ఉంచడం**

**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** బీమా రంగంలో ప్రముఖ పేరున్న TATA AIG జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, విదేశాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం రూపొందించిన సమగ్ర ప్రణాళిక అయిన స్టూడెంట్ ట్రావెల్ ఇన్సూరెన్స్‌ను అందిస్తుంది. ఇది ఊహించని వైద్య మరియు ప్రయాణ సంబంధిత సవాళ్ల నుండి ఆర్థిక రక్షణను అందిస్తుంది, విద్యార్థులకు మరియు వారి కుటుంబాలకు మనశ్శాంతిని ఇస్తుంది.

ముఖ్య ప్రయోజనాలు: కారుణ్య సందర్శన: బీమా చేయబడిన వ్యక్తి వరుసగా ఏడు (7) రోజులకు పైగా ఆసుపత్రిలో ఉంటే, మరియు అతని వైద్య పరిస్థితి అతని స్వదేశానికి తిరిగి వెళ్లడాన్ని నిషేధిస్తే మరియు అతని కుటుంబ సభ్యులలో ఎవరూ లేనట్లయితే, కంపెనీ రౌండ్ ట్రిప్ ఎకానమీ క్లాస్ ఎయిర్ టికెట్ లేదా ఫస్ట్ క్లాస్ రైల్వే టికెట్‌ను అందిస్తుంది, తద్వారా కుటుంబ సభ్యుడు తన మంచం దగ్గర ఉండగలుగుతాడు.

బ్యాగేజ్ ఆలస్యం: గమ్యస్థానానికి చేరుకున్నప్పటి నుండి సాధారణ క్యారియర్ ద్వారా చెక్ చేయబడిన బ్యాగేజ్ ఆలస్యం అయినా లేదా తప్పుదారి పట్టించినా, అవసరమైన వ్యక్తిగత వస్తువుల ఖర్చు తిరిగి చెల్లించబడుతుంది.

పాస్‌పోర్ట్ కోల్పోవడం: విదేశాలలో పాస్‌పోర్ట్ కోల్పోవడం ఒత్తిడితో కూడుకున్నది మరియు అంతరాయం కలిగించేది కావచ్చు. డూప్లికేట్ లేదా కొత్త పాస్‌పోర్ట్ పొందడంలో సహేతుకమైన ఖర్చులను బీమా కవర్ చేస్తుంది, ఒకవేళ ఎవరైనా తన పాస్‌పోర్ట్‌ను కోల్పోయి, డూప్లికేట్ లేదా కొత్త పాస్‌పోర్ట్ పొందడానికి అవసరమైన మరియు సహేతుకమైన ఖర్చులను భరిస్తే.

బెయిల్ బాండ్: బీమా చేయబడిన విద్యార్థిని విదేశీ ప్రభుత్వం తప్పుగా నిర్బంధించినా లేదా తప్పుడు అరెస్టు చేసినా, పాలసీ షెడ్యూల్‌లో పేర్కొన్న మొత్తం వరకు ఏదైనా ప్రభుత్వం లేదా విదేశీ శక్తి తప్పుడు అరెస్టు లేదా తప్పుడు నిర్బంధం ఫలితంగా బీమా చేయబడిన బెయిల్ బాండ్ ఖర్చులను పాలసీ కవర్ చేస్తుంది.

అధ్యయన అంతరాయం: బీమా చేయబడిన వ్యక్తి వరుసగా ఒక నెల కంటే ఎక్కువ కాలం ఆసుపత్రిలో చేరిన సందర్భంలో, కవర్ చేయబడిన గాయం లేదా అనారోగ్యం లేదా టెర్మినల్ సిక్‌నెస్ లేదా వైద్య రీపాట్రియేషన్ విషయంలో లేదా తక్షణ కుటుంబ సభ్యుడు మరణించిన సందర్భంలో, బీమా చేయబడిన వ్యక్తి ట్యూషన్ చెల్లించిన పాఠశాల సెమిస్టర్‌లో మిగిలిన భాగానికి తన/ఆమె చదువును కొనసాగించకుండా నిషేధిస్తే, కంపెనీ బీమా చేయబడిన వ్యక్తికి ఇప్పటికే విద్యా సంస్థకు ముందస్తుగా చెల్లించిన ట్యూషన్ ఫీజును తిరిగి చెల్లిస్తుంది.

ప్రమాదం & అనారోగ్య వైద్య ఖర్చులు: పాలసీ షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా, వ్యాధి / అనారోగ్యం / గాయం బీమా చేయబడిన మొత్తానికి గరిష్ట మొత్తం వరకు వైద్య ఖర్చులు తిరిగి చెల్లించబడతాయి.

వ్యక్తిగత బాధ్యత: ప్రమాదంలో బీమా చేయబడిన వ్యక్తికి శారీరక గాయం ఫలితంగా ఆస్తి నష్టం మరియు ఇతరులకు వైద్య ఖర్చులకు వ్యతిరేకంగా చట్టబద్ధంగా దాఖలు చేయబడిన క్లెయిమ్‌లకు నష్టపరిహారాన్ని కవర్ చేస్తుంది.

# నమ్మిన ప్రజల కోసం అండగా నిలుస్తాం

**- జోరు వానలో బలపం పంచాయతీలో పర్యటన**

**- మారుమూలజి రహదారుల పరిస్థితులపై పరిశీలన..**



**చింతపల్లి, జూలై 25, మేజర్‌న్యూస్:** తమను నమ్మిన ప్రజల కోసం అండ గా నిలుస్తామని, అదే క్రమం లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చింతపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి, జడ్ పి టీ సీ సభ్యుడు పోతురాజు బాల య్య అన్నారు. గత కొన్ని రోజులుగా మన్య ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి పొర్లుతుండడం తో పాటు రహదారులు అద్వాన్నం గా మారడం తో వారు మారు మూల గ్రామాల్లోనీ ప్రజల పరిస్థితులను పరిశీలించేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సీతామహాలక్ష్మి, ఏ పీ వో. రాజు తో పాటు ఇతర అధికా రులతో కలిసి చింతపల్లి మండ లం బలపం పంచాయతీ లోని మారుమూల గ్రామాలలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మన్య ప్రాంతం లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కు ప్రజల పడు తున్న ఇబ్బం దులను తెలుసుకునేందుకు బలపం పంచాయతీ లోని కొన్ని మారుమూల గ్రామాలలో పర్య టించామని అన్నారు. తమను నమ్మి న ప్రజల కోసం వారు కష్టాల్లో ఉన్నప్పుడు ఎంత దూరమైనా, ఎంత కష్ట మైన వారి దరికి చేరి, వారి కష్టాలను తెలుసుకుని వారికి అండగా నిలవడ మే, ప్రజా ప్రతినిధుల ప్రాథమిక లక్ష్యం అని అన్నారు. గత కొద్ది రోజులుగా బారీ వర్షాలతో ఏజెన్సీ ప్రజలు పలు ఇబ్బందు లు పడుతు న్నారని అన్నారు. ఈ క్రమంలో మండలానికి దగ్గరగా ఉన్న ప్రాంతాలే కాకుం డా అతి మారుమూల ప్రాంత మైన బలపం పంచాయతీ లో చెరువూరు, తడ్డాపల్లి, గిల్లేలు బంద, తదితర గ్రామాల్లో గురు వారం పర్యటించామన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం లో వాహనాలు కూడా వెళ్ళలేని రహదారులలో, వాగులు, వంకలు దాటుకొని గ్రామాలను సందర్శించడం జరిగిందని, ఈ క్రమం లో ప్రజల కష్ట సుఖాలను, అడిగి తెలుసు కున్నామని వారు అన్నారు. బారీ వర్షాల కారణం గా పాడైన రహ దారులు తో పాటు, ఏయే పంటలు దెబ్బ తిన్నాయన్న విషయాలు పై పరిశీలించామని అన్నారు. ప్రధానంగా బలపం వెళ్ళే ప్రధాన రహదారి లోతుగడ్డ బ్రిడ్జి నుండి మూల కొత్తూరు వరకు, సుమారు ఎనిమిది కిలోమీటర్ల రహదారి పూర్తి గా ధ్వంసమైందని, ఈ రహదారి పై బలపం, కుడుముసారి పంచాయ తీ లలో అనేక గ్రామాల ప్రజలే కా కుండా సరిహద్దు రాష్ట్రమైన ఒరిస్సా లోని పలు గ్రామాలకు చెందిన మన్య ప్రాంత వాసులు ఈ రహదారి లోనే రాకపోకలు సాగించ తున్నారని అన్నారు అలాంటి ఈ రహదారి పూర్తిగా పాడైందని ప్రభుత్వాధికారులు దృష్టి సారించాలని అన్నారు. ఈ పాడైన రహదారుల విష యమై పలుమార్లు అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. పంచాయితి కేంద్రం పరిధిలోని ప్రధాన గ్రామాల పరిస్థితి ఇలా ఉంటే, ఇక మారు మూల గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో, దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చునని వారు అన్నారు కనీస మౌళిక సదుపాయాలు లేక అక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , సంబం ధిత జిల్లా ఉన్నతాధికారులు సమ స్యలపై స్పందించి, కనీసం లోతుగెడ్డ బ్రిడ్జి నుండి మూల కొత్తూరు గ్రామం వరకు పాడైన రహదారి నిర్మాణా లను వెంటనే చేపట్టాలని అన్నారు. అదే క్రమం లో దశలవారీగా మారు మూల గ్రామాలకు కూడా రహదారి సౌకర్యం కల్పించాలని ఈ సందర్భం గా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో బలపం సర్పంచ్ రమేష్ నాయుడు, ఎంపిటిసి మత్స్యమ్మ స్థానిక నాయకులు గబులంగి మోహన్ తో పాటు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు పడే అవకాశం

**- అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి**

**- ఇంచార్జ్ కలెక్టర్ సేతు మాధవన్**



**విజయనగరం, జులై 24, మేజర్‌న్యూస్:** జిల్లాలో రానున్న 24 గంటల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జ్ కలెక్టర్ సేతు మాధవన్ ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాలపై ఎక్జువ దృష్టిసారించి జాగ్రత్తగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చూడాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఉండి పరిస్థితుల్ని అంచనా వేయాలని, ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. వ్యవసాయ, చెరువులు గట్లు తెగి ప్రవాహాలు వలన నష్టం జరగకుండా జల వనరుల అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు జలాశయాలు పరిస్థితుల పై కలెక్టరేట్ డి సెక్షన్ కు నివేదికలను అందజేయాలని తెలిపారు. అధికారులంతా 24గంటలు అందుబాటులో ఉండాలని , ఎటువంటి సెలవులు, అనుమతులు ఇవ్వడం జరగదని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఫెర్టీ9లో ఎఐ ఆధారిత పురుష సంతానోత్పత్తి పరీక్ష ప్రారంభం




**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్‌లో ఎఐ అధారిత పురుష సంతానోత్పత్తి పరీక్షను ప్రారంభించారు. అత్యాదునిక ఎఐ అధారిత సెమెన్ ఎనల్కైజర్, లెన్సూక్ ఎక్స్12 ప్రో ను పరిచయం చేసింది. ఈ సందర్భంగా ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ వైద్యులు సృజన్, కావ్య మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అన్ని కేంద్రాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసిన తొలి ఐవిఎఫ్ చెయిన్‌గా ఫెర్టీ 9 నిలిచిందని చెప్పారు. పేద, మద్య తరగతి వారికి కూడా అందుబాటులో ఉండేల విధంగా సంస్థ పనిచేస్తుందని చెప్పారు. పురుషుల డీఎన్ఎ, ఫ్రాగ్మెంటేషన్ ఇండక్స్ ఎక్కువగా ఉన్నప్పుడు , గర్భస్రావం రేట్లు 20 నుంచి 25 శాతానికి పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఫెర్టీ 9 ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, నిమిషాల వ్యవధిలోనే వేలాది వీర్యకణాలను విశ్లేషించడం జరుగుతుందని చెప్పారు. డిఎన్ఎ సమగ్రతను ఖచ్చితంగా అంచనా వేసి, మరింత సమాచార ఆధారిత చికిత్సా ఎంపికలు చేయడం సులభతరమవుతుందని వివరించారు. తద్వారా అధిక నాణ్యత గల వీర్యాన్ని గుర్తించడానికి, పిండం అభివృద్ధిని మెరుగుపరచడానికి మరియు సంతానోత్పత్తి చికిత్సల విజయశాతం పెంచడానికి గణనీయమైన తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. ఈ చికిత్స విధానంపై చాలా మందికి అనేక అపోహలు ఉన్నాయని, అవి కేవలం అపోహలు మాత్రమేనని, తమకు ఒకసారి సంప్రదిస్తే అపోహలు అన్ని తొలగిపోతాయన్నారు. జంటలకు ప్రత్యేక సంతానోత్పత్తి అంచనా ప్యాకేజీని కేవలం కేవలం రూ 599 కే ఫెర్టీ 9 అందిస్తుందని తెలిపారు. కాగా ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం వేడుకల్లో ఫెర్టీ 9 సహాయంతో గర్భదారణకు చేరుకుని విజయవంతంగా బిడ్డలు పొందిన జంటలు ఉత్సహంగా పాల్గొని పెర్టీ 9 వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.